

# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శనివారం 19, ఆగష్టు , 2023 16 పేజీలు

## బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

### కిరాయి గోదాములతో రైస్ మిల్లర్‌లపై

# ఆర్థిక భారం



2 లో..

మిల్లుల్లో గోదాములు లేక తడిసిపోతున్న ధాన్యం

..........

ఎప్పటికప్పుడు సిఎంఆర్ బియ్యం తీసుకోక తిప్పలు

..........

సిఎంఆర్ ధాన్యం కాపాడుకోలేక రైస్ మిల్లర్లు అవస్థలు

..........

మరో మూడు నెలల్లో ఖరీఫ్ ధాన్యం మిల్లులకు రానుంది

..........

దీనితో అటు రైతులు, ఇటు మిల్లర్లు నష్టపోతున్న వైనం

ములుగు, ప్రభాతవార్త : రైస్ మిల్లుల్లో సిఎంఆర్ ధాన్యం నిల్వచేసి కాపాడుకోలేక మిల్లర్లు నానా అవస్థలు పడుతున్నారు. ములుగు జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 3 వేలకు పైగా రైస్ మిల్లులు ఉండగా అందరి పరిస్థితి ఇలాగే ఉండగా అవస్థలు పడుతున్నారు. ధాన్యం కాపాడుకోవడానికి విధిలేని పరిస్థితిలో స్థానికంగా ఉండే గోదాముల్లో రెంట్ చెల్లించి నిల్వ ఉంచుకోవడం జరుగుతుంది. అలాగే ధాన్యం ట్రాన్స్‌పోర్టుకు డబ్బులు చెల్లించాల్సి వస్తుంది.

### కార్యకర్తల భేటీలో

# కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు



2లో..

ప్రభావార్త- హన్మకొండ: మాజీ మంత్రి కడియం శ్రీహరి వరంగల్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అధిష్టానం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కడియం శ్రీహరికి సీటు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో శ్రీహరి నిర్వహించిన సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో వచ్చే ఎన్నికలకు ఆయన సిద్ధమవుతున్నారు. ఈ మేరకు కసరత్తు పెంచారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగానే వరంగల్ పట్టణంలో కార్యకర్తలతో ఈ శుక్రవారం బేటీ నిర్వహించారు.

### అక్కా.. ప్రజలు కోరుకునేది

# మిమ్మల్నే




2లో..

గుమ్మడి అనురాధ పేరుతో వెలిసిన ప్లెక్సీలు

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్: ఎన్నికలు తరుముకొస్తున్న వేళ ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారంలో గుమ్మడి అనురాధ పేరుతో గురువారం రాత్రి ప్లెక్సీలు వెలిశాయి. గుమ్మడి అనురాధ గత 5సార్లు ఇల్లందు నియోకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మడి నర్సయ్య కూతురు కావడం వల్లనే అసక్తికరమైన చర్చజరుగుతుంది. అనురాధ ఉస్మానియా లా కాలేజి ప్రిన్స్‌పల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తండ్రి వారసత్వమో ఏమోగాని అనురాధకు రాజకీయాలపై మక్కువ ఉండటం ఇదే సమయంలో బిఆర్ఎస్‌లోని కీలక నేతలు అనురాధను ఇల్లందు నియోకవర్గం నుండి తమ పార్టీ తరుపున

## 59జీవో కింద ఇండ్లు నిర్మించుకున్న వారు నగదు చెల్లించాలి



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 59జీవో కింద ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారు మూడు వాయిదాలలో నగదు చెల్లిం చాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ కాలనీలోని సిగ్నల్ కాలనీలో 59జీవో ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారితో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ఎంపికైన విద్యార్థులకు ప్రవేశాలు



16లో..

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త: ములుగు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ఏటూర్‌నాగారం ఐటీడీఏలో గత జూన్ నెలలో విద్యార్థులను లక్కీడ్రా ద్వారా పీవో అంకిత్ ఎంపిక చేయడం జరిగింది.

### ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్

## ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్



16లో..

పర్వతగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త : వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెడ్డి ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారు పర్వతగిరి మారి సంస్థ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. ప్రజ్వల్ వారు చేస్తున్న కార్యక్రమాలను, నర్సరీని సందర్శించి ఏమేమి మొక్కలు పెంచుతున్నారు అని తెలుసుకున్నారు.

# కిరాయి గోదాములతో రైస్ మిల్లర్‌లపై ఆర్థిక భారం



(మొదటి పేజీ తరువాయి..)

అటు గోదాములకు కిరాయి చెల్లించడం, ఇటు ట్రాన్స్‌పోర్టు చార్జీలు చెల్లిస్తుండటంతో మిల్లర్లపై అదనంగా ఆర్థిక భారం పడి నష్టపోవాల్సి వస్తుందని మిల్లరు ఆవేదన చెందుతున్నారు. సిఎంఆర్ బియ్యాన్ని ఎప్పటికప్పుడు ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా తీసుకుంటే ఈ పరిస్థితి ఉండక మిల్లర్లకు తిప్పలు తప్పేవి. తెలంగాణ రాష్ట్రంలో సుమారు ముప్పయి అయిదు వందల రైస్ మిల్లులు ఉండగా అన్ని మిల్లుల పరిస్థితి ఇలాగే ఉండటంతో పాటు ములుగు జిల్లాలో ఉన్న సుమారు 32 రైస్ మిల్లుల్లో 70 శాతం మిల్లులకు సిఎంఆర్ ధాన్యం నిల్వ చేసేందుకు సరిపడా గోదాములు లేవు. ఉన్న గోదాముల్లో సిఎంఆర్ నుంచి వచ్చిన ధాన్యం నిల్వ ఉంచుకోవడం, ఒక్కో సమయంలో రెండు సీజన్‌ల ధాన్యం నిల్వ చేయాలంటే వారికి కూడా కష్టంగా మారింది. విధిలేని పరిస్థితిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే సిఎంఆర్ ధాన్యంను రైస్ మిల్లు ఆవరణలోనే నెట్‌లు వేసి నిల్వ చేస్తున్నారు. వర్షాల బారి నుండి తట్టుకునేందుకు వాటిపై టార్పలిన్ కవర్లు వేస్తున్నారు. ఈ ఇబ్బందిని అధిగమించాలంటే ప్రభుత్వమే రైస్ మిల్లుల వద్ద గోదాములు నిర్మించి ఆదుకుంటే బాగుంటుంది. లేకుంటే మిల్లర్లు రైస్ మిల్లుల వద్ద గోదాములు నిర్మించుకునేందుకు 50 శాతం సబ్సిడి ఇచ్చి నిధులు మంజూరు చేస్తే ఇంత నష్టం జరుగదని. ఇప్పటికే నాబార్డు వారు ఎస్సీ ఎస్టీలకు గోదాం నిర్మాణాలకు సబ్సిడీతో కూడిన నిధులు ఇస్తున్నారు. కాని అంతగా కార్యరూపం దాల్చకపోవడంతో ఎవరు ముందుకు రావడం లేదు. ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీలకు కూడా కనీసం 50 శాతం సబ్సిడీ ఇచ్చి గోదాంల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని మిల్లర్లు కోరుతున్నారు. జిల్లాలోనే గాక తెలంగాణ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చే వరదల కారణంగా వడ్లు తడిసిపోతున్నాయి. సిఎంఆర్ ధాన్యం సివిల్ సప్లై నిబంధనల ప్రకారం క్వింటాలు ధాన్యానికి 68 కిలోల బియ్యం ఇవ్వాల్సి ఉండగా తడిసిన ధాన్యం కారణంగా మిల్లుల్లో ఆడించిన ధాన్యం క్వింటాలు 60 నుండి 65 కిలోలు మాత్రమే వస్తున్నాయని మిల్లర్లు ఆవేదన చెందుతున్నారు. అయితే రైతులు పండించిన ధాన్యం అకాల వర్షాల కారణంగా తడిసిపోవడం, ధాన్యం తు ట్రంగా లేదనే కారణంతో రైతులు అమ్మిన వడ్లలో కోతలు విధిస్తున్నారనే అపవాదు మిల్లర్లు మోయాల్సి వస్తుంది. గత సంవత్సరం జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, రైస్ మిల్లర్ అసోసియేషన్ లు సమన్వయంతో సిఎంఆర్ ధాన్యంలో ఒక్క కిలో కోత విధించకపోవడంతో రైతులు ఆనందంలో ఉన్నారు. గత సంవత్సరం రబీలో కురిసిన అకాల వర్షాల కారణంగా క్వాలిటీ లేని ధాన్యం కారణంగా మిల్లర్లు కోతలు విధించాల్సి వచ్చింది. దీనితో రైతులు అకాల వర్షం కారణంగా తక్కువ దిగుబడి రావడంతో తీవ్రంగా నష్టపోయామని ఆవేదన చెందారు. ఈ క్రమంలో సిఎంఆర్ ధాన్యం మరాడించి బియ్యం ఎఫ్‌సిఐకి పంపితే నానా రకాల కొర్రీలు పెట్టి అవస్థల పాలుచేస్తున్నారని మిల్లర్లు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పోయిన సంవత్సరం ఖరీఫ్ ధాన్యంనే మిల్లర్లు సిఎంఆర్ చేస్తున్నారు. మొన్నటి రబీ ధాన్యం మిల్లుల్లోనే నిల్వ ఉంచడంతో అది ఇటీవల కురిసిన వర్షాలకు కొంత మొత్తంలో తడువడం జరిగింది. ప్రస్తుం రబీ ధాన్యంలో బాయిల్డ్ ధాన్యం సిఎంఆర్ బియ్యంగా మార్చడం ప్రారంభించినట్లు సమాచారం, మరీ ఈ పరిస్థితి ఇలాగే ఉంటే రెండు నెలల్లో ఖరీఫ్ పంట చేతికొచ్చే ధాన్యం మిల్లులకు వస్తుంది. ఇన్ని అవస్థలు ఎదుర్కొంటూ కూడా తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఎంఆర్ బియ్యం ఇవ్వడంలో ప్రథమ స్థానంలో ఉండగా, ములుగు జిల్లా సిఎంఆర్ బియ్యం అందజేయడంలో రెండవ స్థానంలో నిలిచింది.

# అక్కా.. ప్రజలు కోరుకునేది మిమ్మల్నే

(మొదటి పేజీ తరువాయి..)

పోటీ చెయ్యాలని కోరడంతో పాటుకొంత వత్తిడి కూడా పెంచారు. అనురాధ బిఆర్‌ఎస్ నుండి పోటిలో ఉంటారుఅనే ప్రచారం గత మూడు నెలలుగా సాగుతున్నది తాను కూడా పోటి చేస్తాను అని కొన్ని చోట్ల అనట్లుగా కూడా ప్రచారం జరిగింది.ప్రస్తుత ఎమ్మెల్యేకువ్యతిరేకంగా ఉన్ననేతలే ఈ ప్రయత్నాలను ముమ్మురం చేశారు. అమెను ఒప్పించడంలో కొంత విజయం సాదించారనే ప్రచారం జరిగింది. ఎందుకంటే కెసిఆర్ ఈ సారి ఎట్లాఅయ్యినా గెలవాల్సిందే అనే వ్యూహరచనలో ఉండి ఎక్కడైతే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందోఅక్కడ కొత్తముఖాలను నిలబెట్టాలనే ఆలోచనలో బాగంగానే గుమ్మడి అనురాధతో మంత్రులు మాట్లాడారనే ప్రచారం బైటకు వచ్చింది.గుమ్మడి నర్సయ్యకు మంచి పేరు ఉంది నిరాడంబరుడు ఏలాంటి అవినీతి మచ్చలేని నాయకుడు అస్సలు కూడ బెట్టనినేత పార్టీ నిబందలకు నిలబడే మనిషి అలాంటి నేత కూతురు బిఆర్ఎస్ నుండి పోటి చేస్తే సులువుగా గెలవవచ్చు అనే అంచనాతోనా,మరేకారణమైనా కావచ్చుకాని అనురాదను నిలబెట్టడానికి ప్రయత్నాలు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉండగానే అసక్తికరంగా ఇల్లందు నియోజకవర్గ ప్రజలు కోరుకునేదిమిమ్మల్నేఅక్కా ..అంటే గుమ్మడి అనురాద పేరుతో కొందరుఅబిమానులు గురువారం రాత్రి బయ్యారం మండలకేంద్రంలో ప్లెక్సీలు వెలిశాయి. యువతరం ముందుకరావాలి.. నవతరాల్లో పెను మార్పులు కావలి.. అందుకు మీరురావాలి ఇవ్వి పోస్టర్లపై ఉన్నవి ఈపోస్టర్లపై అనురాధ అబిమానుల పోటోలు పేర్లుకూడా ఉన్నాయి.ఈ ప్లెక్సీలో మాత్రం ఏపార్టీతరుపునుండి పోటిచెయ్యాలో మాత్రంలేదు. కేవలం మీరు రావాలి అనేదే ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యేకు టికెట్ ఇస్తారాలేదా అనే దానిపై కూడా కొంత సంగ్దిత ఉంది కెసిఆర్ మనుస్సులో ఏమి ఉందో అనేది మాత్రం అర్దంగాని స్థితిలో అనేక మంది ఎమ్మెల్యేఉండగా అందులో ఇల్లందు కూడా ఉందనే ప్రచారం.ఇలాంటి సమయంలో గుమ్మడి అనురాద పేరుతో ఫెక్సీలు వెలవడం అనేక అనుమానాలకు దారి తీస్తున్నది అనురాదపట్ల జనంకు ఉన్నఅబిప్రాయంను తెలుసుకోవడం కోసమే ఎమైనా పోస్టర్లు వెలిశాయా అనేసందేహం కూడా వ్యక్తమవుతుంది.అనురాదకు కూడా రాజకీయాలపై అసక్తిఉందటం బిఆర్ఎస్ నేతలు పోటిచెయ్యాలని అడగటం ఇదే సమయంలో ఊహించని రీతిలో అనురాద అబిమానులపేరుతో ఫ్లెక్సీలు వెలవడం పట్ల ప్రజలు తమకు తోచిన విదంగా మాట్లడుకుంటుడగా ఇదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఈ ఫ్లెక్సీనీ చించివేశారు.



# గురుకుల జూనియర్ కళాశాలల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

-ఐటిడిఏ పీవో ప్రతిక్‌జైన్



భద్రాచలం, ప్రభాతవార్త :

2023 -2024 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో (జూనియర్ ఇంటర్) మిగిలిన కొన్ని సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.

కావున ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఇటీవల 10వ తరగతి 2022 -2023 విద్యా సంవత్సరం పూర్తి అయిన అభ్యర్థులు తప్పకుండా తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈ నెల 21వ తేదీ సోమవారం నాడు బాలబాలికలకు ఉదయం 9 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ వైటీసీ, ఇల్లందు వద్ద స్పాట్ అడ్మిషన్ ప్రక్రియకు హాజరుకావాలని, ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, ఇతర సమాచారం కొరకు అరుణకుమారి ప్రిన్సిపల్ 965 2949 784, బి.హరికృష్ణ ప్రిన్సిపల్ 94930 11 065, వి.అనసూర్య వైటీసీ ఇంచార్జ్ 8106 141 505 ఫోన్ నెంబర్‌లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ డేవిడ్ రాజ్ తెలిపారు.

# కార్యకర్తల భేటీలో కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికలకు ప్రతీ కార్యకర్త సిద్దంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తాను తప్పు చేయనని నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొస్తానని చెప్పారు. కడియం శ్రీహరి వస్తే అవినీతి పరులకు భయమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను వస్తున్నానంటే గోకేవారు. గీకేవారు పారిపోవాల్సిందేనని చెప్పారు. అలాగే భూకబ్జాదారులు సైతం వెళ్లిపోవాల్సిందేనని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. అలా చేస్తే స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటి చేసి అభివృద్ధి చేస్తానని కడియం శ్రీహరి హామి ఇచ్చారు.

# కమనీయం .. రమణీయం.. రామయ్య కళ్యాణం





భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# పీ.వీ.కుటుంబాన్ని పరామర్శించిన సీపీయం కేంద్ర కమిటీ సభ్యులు బీ.వెంకట్

భద్రాచలం, ప్రభాతవార్త :

ఇటీవల గుండెపోటుతో మరణించిన సీపీయం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నవ తెలంగాణ మాజీ సీజీఎం కామ్రేడ్ పీ.వీ.శ్రీనివాస్ కుటుంబాన్ని సీపీయం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బీ.వెంకట్ పరామర్శించారు. పీ.వీ.శ్రీనివాస్ ఉద్యమ ప్రస్థానం భద్రాచలంలో ప్రారంభమై అంచెలంచెలుగా ఎదిగారని పార్టీ రాష్ట్ర కేంద్రం అవసరాల నిమిత్తం రాష్ట్ర కేంద్రానికి వచ్చే పనిచేశారని అన్నారు. కామ్రేడ్ పీ.వీ. విద్యార్థి, యువజన ఉద్యమాలలో క్రియాశీలకంగా పనిచేశారని అన్నారు. ఆయన మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని అన్నారు. ముందుగా కామ్రేడ్ పి.వి.చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీ.వెంకట్‌తో పాటు ఎస్సీ రాఘవులు, యూటీఎఫ్ నాయకులు రాజు, విజయ్, తాపూరియా, సీపీయం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, కోరాడ శ్రీనివాస్,కుంజా శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాల భద్రాచలంను జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని బి.సులోచనరాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ప్రత్యేక సమావేశంలో కళాశాలకు రెగ్యులర్‌గా రావాలని ప్రశ్నలను బట్టి పట్టకుండా విశ్లేషణాత్మకంగా చదవాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఈ నెల 31 వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాయిన్ అవుటకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని తెలియజేశారు. ఇప్పటి వరకు జిల్లాలో అత్యధిక అడ్మిషన్లు అయ్యినందుకు అధ్యాపకులను అభినందించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిల్ట్ కార్మికుల నిరసన ఉధృతం



**న్యాయం జరిగే వరకు ఆంధోళన చేస్తాం**

**కార్మికుల ఆందోళనలను పట్టించుకోని నాయకులు**

**మంగపేట ఆగస్టు18, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురంలో ఉన్న బిల్ట్ కార్మికులకు యాజమాన్యం, ప్రభుత్వం తీరని అన్యాయం చేశాయని దీనిని నిరశిస్తూ గత 3రోజులుగా బిల్ట్ మేన్ గేటు ముందు నిరసన కార్యక్రమాలను చేస్తున్నారు. బిల్ట్ కార్మికులకు చెల్లించాల్సి న వేతన బకాయిలు పీఎఫ్, గ్రాడ్యుటీ యాజమాన్యం చెల్లించే వరకు ఆంధోళనలు చేస్తామని ఏపీఆర్ ఆదర్శా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే.వెంకటాచారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరసన కార్యక్రమాల్లో బాగంగా తము చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న ఆంధోళనలో బాగంగా శుక్రవారం కార్మికులు బిల్ట్ గేటు ముందు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాధాలు చేశారు.కార్మికుల ఆందోళనలు పట్టించుకోని రాజకీయ నాయకులుకమలాపురం బిల్ట్ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ఏరాజకీయ నాయకులు సైతం పట్టించు కోవడం లేదు. కనీసం వారు చేస్తున్న ఆంధోళనల వద్దకు వచ్చి వారి సమస్యనన తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. అన్ని రాజకీయ పార్టీల నాయ కులకు బిల్ట్ కార్మికులను వాడుకుని వదిలేయడం గత ఎన్నో సంవత్స రాలుగా వస్తుంది. అయినా రాజకీయ పార్టీల నాయకులకు వంతపాడుతూ వారి వెంటనే తిరుగుతున్నారు కొందరు కార్మికులు, కార్మిక నాయకులు.పాల్గొన్నారు.

## ఆలయాలకు శ్రావణ శోభ

**పరకాల, ఆగస్టు 18, ప్రభాతవార్త**



పరకాల పట్టణంలో శ్రావణ శుక్రవారం పురష్కరించుకొని ఆలయాలన్ని శుక్రవార శోభను సంతరించుకున్నాయి.శ్రావణ మాసంలో మొదటి శుక్రవారం కావడంలో వందలాదిగా మహిళలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలను జరువుకున్నారు. వట్టణంలోని కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక కుంకుమార్చనలు చేశారు.కాగా పురాతన శివాలయంలో వందలాదిగా భక్తులు బారులు దీరి స్వామి వారినీ దర్శించుకున్నారు.శుక్రవారం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలను నిర్వహించారు.ఉదయం సుప్రభాత సేవ,నిత్య పూజాలను జరిపిన అనంతరం దర్శనానికై భక్తులను అనుమతించారు.మహిళలు ఆలయ ప్రాంగణంలో ముత్తైదువులకు వాయనాలను సమర్పించుకున్నారు.ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా కుంకుమేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

## పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే**

**పరకాల, ఆగస్టు 18, ప్రభాతవార్త**



ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరూ ఆకరితులై బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని,ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.శుక్రవారం ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామానికి చెందిన పలువులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరినవారు ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్ వంగరి సమ్మయ్య, మాజీ పద్మశాలి సంఘం అధ్యక్షులు వంగరి నాగరాజు, భిక్షపతి, కృష్ణరెడ్డి, రమణారెడ్డి, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రెమిడి బుచ్చిరెడ్డి, బీరం శ్రీలత రామకృష్ణ, రాజారం రెడ్డి, కేశవరెడ్డి, రవీందర్ రెడ్డి, భిక్షపతి బలభద్రం రవి, శ్రీను భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల అంశంపై ధర్నా

**- ప్రభుత్వ వైఫల్యాన్ని ఖండిస్తూ బిజెపి శ్రేణుల నిరసన**

**నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**



పేదోళ్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఏమాయ్యాయని వారి సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువాయే అంటూ బిజెపి శ్రేణుల నర్సంపేట ఆర్అండ్‌బీ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామంటూ మాయమాటలు చెప్పిన కేసీఆర్ సర్కార్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. నర్సంపేట నలు దిక్కుల నుండి సంఘటితమై చేరుకున్న కాషాయ కార్యకర్తలు చౌరస్తాను దిగ్బంధం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల ప్రకారం ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలంతా ఒక్కటై బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాయల మరాఠీ కేసీఆర్ మాటలు నమ్మి మరోక్కసారి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, గటిక అజయ్, మహిళా మోర్చా అధికార ప్రతినిధి చిలువేరు రజిని భారతి, బీజెంఐఎం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్‌గౌడ్, అంబాల రాంగోపాల్, వేణుగోపల్, పెంచాల సతీష్, తోవుటు రమేష్, శేఖర్, నర్సంపేట, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపల్లి రాజు, నర్సంపేట అద్యక్షులు గూడూరు సందీప్, కూనమల్ల పృద్వి, వీరప్రకాష్, విజయరాణి,ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**రాయపర్తి, ఆగస్టు 18, ప్రభాతవార్త**



రాయపర్తి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను రాయపర్తి గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు.గౌడన సంఘం పెద్దగోని ఇప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ పూలమాల వేసి,ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో సర్వాయి పాపన్న గౌడ పోరాట పటిమను నాయకులు గుర్తించలేదు.కానీ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గౌడ సంఘాల ఐక్య ఉద్యమాలతో అణగారిన వర్గాల రాజ్య పాలకుడు తెలంగాణ రాష్ట్రంలో 350 ఏళ్ల క్రితమే ఆత్మగౌరవ పోరాటంలో అన్ని కులాలను ఏకం చేసి తాల్లేక్కితే ఎమోస్తది కల్లమ్మతే ఎమోస్తది కొడితేగోల్కోండను కొంటాలే రాజుగా రాజ్య పరిపాలన చేయాలే నా బహుజన జాతులు ఆత్మ గౌరవంతో బ్రతకాలే అని కత్తి పట్టి యుద్ధం చేసి 21 కోటలు ఆక్రమించుకొని బహుజనులకు రాజ్యకాంక్ష రుచి చూపించిన వీరోచిత పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నారగోని శ్యాంప్రసాద్ గౌడ్, బూరుగు నవీన్, గొల్లపల్లి రమేష్ గౌడ్, పెద్దగొని ప్రసాద్ గౌడ్, కోతి కళ్యాణ్ గౌడ్, పెద్దగోని సందీప్ గౌడ్, పల్లె అభిషేక్, కక్కర్ల రాజేష్ గౌడ్, కప్పల చంద్రమౌళి గౌడ్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి

**మల్హార్‌రావు, ఆగస్టు 18, ప్రభాతవార్త**



మండలంలోని కొండం పేట గ్రామానికి చెందిన తోటపల్లి రాజయ్యకు చెందిన పాడి గేదె శుక్ర వారం తన ఇంటి సమీ పంలో మేతకు వెళ్లిన క్రమంలో సమీపంలో ఉన్న విద్యుత్ పోల్‌కు తగిలింది. విద్యుత్ ఘాతంతో విలవిల లాడుతున్న గేదెను రక్షించేందుకు రాజయ్య ప్రయత్నించగా రాజయ్యకు కూడా స్వల్పంగా విద్యుత్ షాక్ తగిలి తృటిలో ప్రాణపాయం నుంచి ఎలాంటి గాయాలు కాకుండా బయటపడడంతో పెద్ద పెనుప్రమాదం తప్పింది. విద్యుత్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కాలంచెల్లిన విద్యుత్ ఫోల్స్ మార్చకపోవడంతో ఈప్రమాదం జరిగిందని బాధిత రైతుతో పాటు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రాణాలు పోయినా విద్యుత్ అధికారులు పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా మృతి చెందిన గేదె విలువ రూ.60వేలు ఉంటుందని, తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## మునిగాల పద్మ భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి సతీమణి మునిగాల పద్మ ఇటీవల అమెరికాలో గుండెపోటుతో ఆకస్మిక మరణం పొందగా వారి మృతి పట్ల ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శుక్రవారం నర్సంపేట పట్టణం సర్వాపురంలోని వారి భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.అనంతరం వెంకట్ రెడ్డిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.ఎమ్మెల్యే వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయ్యపల్లిలో పశువైద్య శిబిరం



**దుగ్గొండి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో శుక్రవారం పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాదులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి రామ్మోహన్ మాట్లాడుతూ ప్రతి పశువుల పెంపకం దారుడు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. పశువులకు గాలికుంటు వ్యాదితో పాటు తిదితర వ్యాదులు సోకకుండా టీకాలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లాటి భవాణి కేశవరెడ్డి, సిబ్బంది గోపాల మిత్ర పాల్గొన్నారు.

# హత్యచారానికి పాల్పడ్డ దోషులను శిక్షించాలి

**-జాతీయ మానవ హక్కుల మండలి డిమాండ్**

**మల్హర్‌రావు, ఆగష్టు 18, ప్రభాతవార్త**

పెద్దపల్లి జిల్లాలోని అప్పన్నపేట శివారులో మధ్యప్రదేశ్‌కు చెందిన మైనర్ బాలికపై సామూహిక అత్యచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని నేషనల్ హ్యూమాన్ రైట్స్ కౌన్సిల్(ఎన్‌హెచ్‌ఆర్సీ) మానవ హక్కుల మండలి మల్హర్‌రావు మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ముదుతనపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహిళల భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఇలాంటి ఘటనలు ఆగడం లేదని, ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధికోసం వలస కూలీలుగా వచ్చిన మధ్యప్రదేశ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. సామూహిక అత్యచార ఘటనలో దోషులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఎన్‌హెచ్‌ఆర్సీ మండల ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, సభ్యుడు చొప్పరి రాజయ్య పాల్గొన్నారు.



# కిషన్‌రావుపల్లి టు భూపాలపల్లి అటవీ మార్గానికి అనుమతి

**-పుట్ట మధు కృషితోనే కల నెరవేరింది : బిఆర్‌ఎస్ నాయకులు**

**-కృతజ్ఞతలు తెలిపిన బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు**

**మల్హర్‌రావు, ఆగష్టు 18, ప్రభాతవార్త**



బిఆర్‌ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ కృషితోనే కిషన్‌రావువల్లి టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి అటవీ మార్గం మీదుగా రహదారికి అటవీశాఖ నుంచి అనుమతి లభించిందని బిఆర్‌ఎస్ పార్టీ మండల శ్రేణులు అన్నారు. ఖమ్మంపల్లి-తాడిచర్ల వంతెన నిర్మాణం మొదలుకొని మారుమూల గ్రామాల్లో రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో జిల్లా కేంద్రానికి సైతం రహదారి అనుమతి ఇవ్వాలని అనేక సార్లు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, కేంద్ర అటవీ శాఖ అధికారులకు చేసిన ప్రతిపాదనలతోను అటవీ శాఖ నుంచి అనుమతులు లభించినట్లు తెలిపారు. ఇందుకు కృషి చేసిన పుట్ట మధుకు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, విజయ-నాగేశ్వర రావు, కో-ఆప్షన్ ఆయూబ్ ఖాన్, కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, కోట రవి, వాల యాదగిరి రావు, అక్కపాక సమ్మయ్య, తాండ్ర మల్లేష్, అజ్మీరా బాలాజీ, తాండ్ర మార్కు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలి

**-బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న**

**-ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు**



**కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిఎస్‌పి, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ రాజకీయ పార్టీలతో పాటు గౌడ కులసంఘ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఈసందర్భంగా బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న మాట్లాడుతూ..బహుజన వీరుని జయంతిని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం గొప్ప సందర్భమని అన్నారు. మహనీయుల జయంతిని పార్టీలకు అతీతంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. కాటారం మండల కేంద్రంలో గౌడ కులస్థులు అన్ని సంఘా లను కలుపుకొని అన్ని రాజకీయ పార్టీల లో పని చేసే వారంత ఒక్కటై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని, ఇందుకుగాను బిఎస్‌పి కార్యకర్తలు ఎళ్లవేళలా సైనికుల్లా పని చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్, గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు, వార్డు సభ్యులు బుర్ర లక్ష్మయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపిటీసీ మారగోని శంకర్ గౌడ్, గౌని సుధాకర్ గౌడ్, అరిగెల వెంకటరాజం గౌడ్, ధన్వాడ మాజీ సర్పంచ్ కారెంగల తిరుపతి గౌడ్, తాటి బాపు గౌడ్, బొడ్డు రాజబాబు, ఎండి మౌలానా, బీరెల్లి మహేష్, పురుషోత్తం, బోడ బాపు తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు లేక కాటారం ప్రజల ఇక్కట్లు



**-కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి**

**కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త**

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో గత ఆరు నెలల నుండి విద్యుత్ వీధి దీపాలు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి శుక్రవారం ప్రకటనలో పేర్కోన్నారు. వీధి దీపాలు లేకపోవడంతో వర్షాకాలం నేపథ్యంలో విష పురుగులతో ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయ న్నారు. కావున సర్పంచ్ వెంటనే స్పందించి వీధి దీపాలను అమర్చాలని డిమాండ్ చేశారు.

## 21న ఉపాధి హామీ మండల స్థాయి ప్రజావేదిక

**కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త**

కాటారం మండలంలో తేది 01.7.2021నుండి 31.3.2023వరకు ఉపాధి హామీ పనుల్లో జరిగిన వివిధ అభివృద్ధి పనులపై ఈనెల 21న కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలంలో ఉదయం 9గంటలకు 13వ విడత మండల స్థాయి సామాజిక తనిఖీ 'ప్రజావేదిక'ను నిర్వహించడం జరుగుతుందని కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ శుక్రవారం ప్రకటనలో పేర్కోన్నారు. కావున సకాలంలో హజరై విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మహదేవపూర్ ఎంపిపి

**-సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**



**మహదేవపూర్(కాటారం), ఆగష్టు 18, ప్రభాతవార్త**

మహదేవపూర్ ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ(స్వంత గూటికి)లో చేరారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎంపిపి రాణిబాయిని శ్రీధర్‌బాబు సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, మహదేవపూర్,మహముత్తారం జడ్పీటీసీలు గుడాల అరుణ-శ్రీనివాస్, లింగమళ్ల శారధ-దుర్గయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్,తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## తాడిచర్ల టు భూపాలపల్లి ఫారెస్ట్‌లో రోడ్డుకు అనుమతులు

**-కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, అధికారులకు కృతజ్ఞతలు**

**-మల్హర్‌రావు ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు**

**మల్హర్‌రావు, ఆగష్టు 18, ప్రభాతవార్త**



ఎప్పుడెప్పుడని దశాబ్దాల నుంచి ఎదురు చూస్తున్న మండలకేంద్రమైన తాడిచర్ల టు కిషన్‌రావు పల్లి అడవుల నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు సుమారుగా 7కిలో మీటర్ల మేర రోడ్డు నిర్మాణం కొరకు అటవీశాఖ అనుమతులు వచ్చినట్లుగా తెలిసిందని,ఇ ందుకు సంబంధించిన ఉత్తర్వులు రేపు రానున్నట్లుగా హైదరాబాద్‌లో ఉన్న ఉన్నతాధికారులు సమీక్ష సమావేశంలో తెలిపినట్లుగా ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు శుక్రవారం పేర్కోన్నారు. ఈసందర్భంగా ఎంపపిఇ మాట్లాడారు. రోడ్డు నిర్మాణం కొరకు ఫారెస్ట్ నుంచి అటవీశాఖ అనుమతులు రావడానికి కృషి చేసిన జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, డిఎఫ్‌ఓ లావణ్యలకు మండల ప్రజల తరపున ఎంపిపి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కొయ్యూరు ఎస్‌ఐ నరేష్‌కి సన్మానం



**మల్హర్‌రావు, ఆగష్టు 18, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా సిఎం కేసిఆర్ చేతుల మీదుగా స్పెషల్ అవార్డును అందుకున్న కొయ్యూరు ఎస్‌ఐ వడ్లకొండ నరేష్‌ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, తాడిచర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేనం శ్రీనివాస్‌లు శుక్రవారం కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పోలీసు శాఖలో అంకితభావంతో పని చేసి మరిన్ని ఉన్నతస్థాయి అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఐటిఐలో మూడవ దఫా అడ్మిషన్‌లు

**కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త**

కాటారం ప్రభుత్వ ఐటిఐలో మూడవ దఫా అడ్మిషన్‌లకు అర్హులైన వారి నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు కోరుచున్నట్లు కాటారం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ భిక్షపతి శుక్రవారం ప్రకటనలో పేర్కోన్నారు. నేటి నుండి ఈనెల 30వరకు సంబంధిత వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేప్పుడు పేరు, తండ్రి, తల్లి పేర్లు,పుట్టిన తేది పదవర తరగతి సర్టిఫికెట్‌లో ఉన్న మాదిరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సెల్ఫీ ఫోటోలను అప్లోడ్ చేస్తే దరఖాస్తు తిరస్కరించడం జరుగుతుందన్నారు. కేవలం రిసెంట్ పాస్ ఫోటో సైజ్ ఫోటోను మాత్రమే అప్లోడ్ చేసుకోవాలన్నారు. మొదటి, రెండవ దఫాలో అప్లై చేసుకున్న వారు మూడవ దశలో ఆప్షన్‌లో పెట్టుకోవాలని, మళ్లీ కొత్తగా అప్లై చేసుకోవడం అవసరం లేదన్నారు. కావున అర్హులైన అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ కార్యక్రమాలను

# సత్వరమే అమలు చేయాలి

**-ఆసరా ఫించన్ బదిలీ సత్వరమే జరిగేలా చూడాలి**




ప్రభాతవార్త- హన్మకొండ:

ప్రణాళికాబద్దంగా ప్రభుత్వ కార్యక్రమాలను సత్వరమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఆసరా ఫించన్ తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణీ, జీవో 59, నోటరీ భూముల క్రమబద్దీకరణ, బీసీ, మైనారిటిలకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణి, దళితబంధు, వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ వృద్దాప్య ఆసరా ఫించన్ దారులు మరణించిన పక్షంలో వారి భాగస్వామికి పెన్షన్ బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఆసరా పించన్ దరఖాస్తులు వారంలో మంజూరు చేయాలని సీఎస్ తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యూలరైజేషన్ ప్రక్రియ సంబంధించి జిల్లా కమిటీ స్క్రూటిని పూర్తి చేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యూలరైజేషన్ పత్రాలు, సెప్టెంబర్ 15 నాటికి పంపిణి పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. జిల్లా వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, కమీషనర్ రిజవాన్‌బాషా, అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**- స్మార్ట్ సిటీ పనులను పూర్తి చేయాలి**

**- కాళోజి కళాక్షేత్రం పనుల్లో వేగం పెంచాలి**




ప్రభాతవార్త- హన్మకొంధ:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, స్మార్ట్‌సిటి పనులను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధజలో జీడబ్ల్యూయంసీ కూడా పరిధజలో జరుగుతున్న అభివృద్ధి పనులపై హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజుయాదవ్ మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషాతో కలిసి శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలోని డివిజన్ పరిధజలో జరుగుతున్న జీడబుల్‌ఎంసీ, కూడా పరిధిలో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైన్లు, పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. రానున్న ఒకటి రెండు నెలల్లో పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ, కూడా అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు, ఇరిగేషన్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధి.తులకు అండగా ఎర్రజెండా




ప్రభాతవార్త- హన్మకొండ:

హన్మకొండ, ఇటీవల కురిసిన వర్షాలకు ఇబ్బందులకు గురైన వరద బాధితులకు సీపీఎం హన్మకొండ సౌత్ మండల కమిటి ఆధ్వర్యంలో కుటుంబానికి 25 కి.బియ్యం, నిత్యవసర సరుకులకు మండల కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షతన పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరై పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాదితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, మిశ్రీన్, మండల కమిటీ సభ్యులు ఆలకుంట్ల యాకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమారస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు, పల్లకొండ శ్రీకాంత్ రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిట్ల వర్షిణికి గోల్డ్ మెడల్



పరకాల, ఆగస్టు 18, ప్రభాతవార్త

మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన సైనిక సంఘం జిల్లా అధ్యక్షుడు బిట్ల వేణుగోపాల్ కుమార్తె బిట్ల వర్షిణి గోల్డ్ మెడల్ సాధించింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహింజిన ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా యంగ్ ఇన్‌వాయిస్ ఇంటర్నేషనల్ నిర్వహించిన మైమదర్ ల్యాండ్ పెయింటింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వర్షిణి గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకుంది. కేంద్రీయ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న వర్షిణి తన ప్రతిభను కనబరిచి విజేతగా నిలవడం పట్ల గ్రామస్తులు అభినందించారు.




## హ్యూమాన్ రైట్స్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినికి సత్కారం



పర్వతగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఇటీవల కొడింగ్ స్కూల్స్‌కి జరిగిన ఎంపికలో సీటు సాధించిన పర్వతగిరి మండలం ముంజూలకుంట తండాకు చెందిన పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ విద్యార్థిని బానోతు శివరంజినినీ హ్యూమాన్ రైట్స్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. పర్వతగిరి ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ ఆర్ సమ్మయ్య, పర్వతగిరి సబ్ ఇన్స్పెక్టర్ ఈ వీరభద్రరావు, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎండి జలీల్, ఎనుగల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ హైమావతి, గోపనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, పర్వతగిరి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ రాబోయే రోజులను కోడింగ్ విద్య చాలా ప్రభావితం చేయగలుగుతుందని పేద కుటుంబ నేపథ్యం నుండి ఆ స్థాయి విద్యను అభ్యసించడం మరియు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించి కోడింగ్ స్కూల్‌కి ఎంపిక కావడం నిజంగా అభినందనీయమని బానోతు శివరంజనినీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివరంజీనీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి హ్యూమాన్ కమిటీ ఇన్చార్జ్ గారే జయరాజ్, కమిటీ సభ్యులు చిన్నపెల్లి రాజు, వంగాల దినేష్, ప్రణీత్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి



ప్రభాతవార్త- హన్మకొండ:

నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం కాజిపేట ప్రాంతానికి సీఎం సహాయనిధి చెక్కులను ఇంటింటికి తిరుగుతూ పంపిణి చేశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ నిరుపేదల ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సిఎం సహాయనిధి ద్వారా అనార్యోంతో బాదపడుతూ చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. అనారోగ్యంతో బాదపడుతున్న నిరుపేదలు స్థానిక నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వారికి అండగా ఉంటామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గానికి ఐదు చెక్కులు తీసుకొని రాలేదని ఇప్పుడు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో డివిజన్‌కి కొన్ని వందల చెక్కులు పంపిణి చేస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా 9మంది లబ్ధిదారులకు 15లక్షల రూపాయల విలువ గల చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**





**నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

తెలంగాణ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మొగలాయిల దౌర్జన్యాలను ఎదురించిన వీరుడు శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని వారి విగ్రహానికి పూలమాల వేశారు. సమాజం మొత్తం గర్వించదగ్గ ముద్దుబిడ్డ, ఆనాడే అరాచారాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన యోధుడు శ్రీ సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జీవిత స్ఫూర్తిని మనమందరం ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం జరపడం ఎంతో గర్వకారణమని అన్నారు. కోటి రూపాయలతో సంఘం కమ్యూనీటి హాల్ కోసం నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. నర్సంపేట పట్టణ గౌడ్ సంఘం కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేయడంలో జరిగిందని తెలిపారు. నర్సంపేట పట్టణ గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ భవన్ నిర్మాణ పనులు శరవగంగా జరుగుతున్నాయని, ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. మరో రూ.50లక్షలను కమ్యూనీటీ హాల్ నిర్మాణం కోసం అదనంగా మంజూరు చేపిస్తానని హామి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలలో నియోజకవర్గంలోని గౌడ కులస్తులకు ప్రథమ ప్రాధాన్యతతో నా సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పట్టణ కమిటీ బాధ్యులు గౌడ సంఘం బాధ్యులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిదులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

పట్టణంలోని జయలక్ష్మి సెంటర్లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు, మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, బీసీ సెల్ చైర్మన్ ఓర్సు తిరుపతిలు మాట్లాడుతూ 16వ శతాబ్ధంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసి, బహుజన రాజ్యస్థాపన చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, బహుజన రాజ్యస్థాపనకు బహుజనులు అంతా ఏకమై, దళిత బహుజన అణివేతకు విముక్తి కల్పించాలని జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మల్కల సాంబయ్య, గాజుల రమేష్, సోల్తి సాంబయ్యగౌడ్, బాణాల శ్రీనివాస్, దండెం రతన్‌కుమార్, ఓర్సు సాంబయ్య, నాంపెల్లి వెంకటేశ్వర్లు, రామగోని, శ్రీనివాస్, ఎండి బాబా, గిరిగాని రమేష్, ఇస్లావత్ పద్మబాయ్, ఆడెపు రమాదేవి, నూనె పద్మ, దేశీ సాయి, పటేల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి



**నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి కె యాకయ్య డిమాండ్ చేశారు. డీటీఎఫ్ సభ్యత్వం రాష్ట్ర మహా సభల సందర్భంగా నర్సంపేట పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య మాట్లాడుతూ గత 5 ఏండ్లు పదోన్నతులు, బదిలీలు లేకపోవడంతో ఉపాధ్యాయులు సర్వీసు పరంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చోరవ తీసుకొని చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయుల బిల్లుల నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే మంజూరు చేయాలన్నారు. పీఆర్సీ కమిటీ నియమించి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యాయుడు దార్ల రవీందర్, కార్యదర్శి కునమల్ల కొమ్మాలు, మండల అధ్యక్షుడు సర్దార్, ప్రధాన కార్యదర్శి పి రవి, నాగేశ్వర్, నరేందర్, రఘుపతి రెడ్డి, వాణీ, అరుణ, లక్ష్మయ్య, వెంకటస్వామి, కిషన్, శోభన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగులో ఉన్న ఫీజురియంబర్స్మెంట్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి



**నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

పెండింగులో ఉన్న ఫీజురియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని పిడిఎస్యు నర్సంపేట డివిజన్ కమిటీ కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం అనంతరం పిడిఎస్యు ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్ ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. పిడిఎస్యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నెలకోన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని, దానిలో భాగంగానే గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్స్ ఉపకార బకాయిలను చెల్లించడం లేదని తెలిపారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 5500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జూనియర్, డిగ్రీ కళాశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నర్సంపేట డివిజన్ కోశాధికారి రవి, విజయ్, బాలక్రిష్ణ, దిలీప్, శివాజీ, వివేక్, పవన్ పాల్గొన్నారు.

## బోరు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపిపి



**ఖానాపురం, ఆగస్టు 18, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని 8వ వార్డులోని ప్రజల నీటి అవసరాలను తీర్చడం కోసం వారి సౌకర్యార్థం ఎమ్మెల్సీ సీడీఎఫ్ నిధుల నుండి మంజూరైన బోరు పనులను ఖానాపురం ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, ఉపసర్పంచ్ మేడిద కుమార్, పార్టీ నాయకులు, డెంకన వెంకటేశ్వర్లు, దల్వాయి రాము తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో బత్తిని మొగిలయ్య గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలి



**నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని వరంగల్ క్రాస్ రోడ్డు జంక్షన్‌లో సమరయోధుడు బత్తిని మొగిలయ్య గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాటం సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ తెలిపారు. ఈ మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ బడుగుల ఆత్మ గౌరవం కోసం సర్ధార్ సార్వయి పాపన్న గౌడ్ మువ్వన్నెల జాతీయ జెండా కోసం గౌరవం కోసం బత్తిని మొగిలయ్య గౌడ్ తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. అమరుల త్యాగాలకు గుర్తుగా వారి విగ్రహాలు ఏర్పాటు చేయాలని రమేష్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశాల పద్మ స్వామి గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, గుర్రం ప్రభాకర్ గౌడ్, పెరుమాండ్ల శ్రీరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**చెన్నారావుపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

బాదితులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు అక్కల్‌చెడ గ్రామ శివారు కట్టయ్యపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాదారపు సాంబరెడ్డి, జాగృతి పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ ఇటీవలే అనారోగ్యానికి గురయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో వారి ఇళ్లకు చేరుకొని పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకొని భరోసా కల్పించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, తూటి రమేష్, అమిరోద్దిన్, బండి హరీష్, వీరన్న, ప్రవీణ్‌కుమార్, సారయ్య, చిట్టె లింగయ్య, జోరు వీరయ్య, చెవ్వ వెంకన్న, చెవ్వ బక్కన్న హంస భద్రయ్య తదితరులు ఉన్నారు.

## నూతన గోదాంకు భూమి పూజ



**ఖానాపురం, ఆగస్టు 18, ప్రభాతవార్త**

మండలంలోని కొత్తూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాంకు శుక్రవారం ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావులు భూమిపూజను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఎరువుల నిల్వలకై నూతన గోదాములను నిర్మించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతోనే దాదాపుగా అన్ని గ్రామాల్లో నూతన గోదాముల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. 16లక్షల83వేల నిధులతో గోదాం నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, సొసైటి వేస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డితో పాటు సొసైటి డైరెక్టర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విపత్తు పరిస్థితిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**వరదల కారణంగా ప్రజలకు ఇబ్బందులు**
**సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి**
**రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్‌ను పునరుద్దరించాలి**
**అర్హులకే బిసి బంధు, దళిత బంధు, గృహలక్ష్మీ పథకాలు**
**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**



**ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
విపత్కర పరిస్థితుల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఏ కారణంచేతనైనా సరే ప్రజలు ఇబ్బందులకు గురికాకూడదని ఆమె అధికారులకు ములుగు సూచించారు. ములుగు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ ఆధ్వర్యంలో జరుగగా ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభకు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, ఎంపీడీఓ, తహసీల్దార్ లతో పాటు గౌరవ సభ్యులు హాజరు కాగా వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ గత నెలలో కురిసిన అతి భారీ వర్షాలు కురువడంతో వచ్చిన వరదలకు రోడ్లన్ని దెబ్బతిన్నాయని, వెంటనే రోడ్లను మరమ్మతు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పైపులైన్ కూడా కొట్టుకుపోవడం జరిగిందని, వాటిని పునరుద్ధరించి ప్రజలకు రక్షిత నీరు ఇవ్వాలని ఆమె అన్నారు. వర్షా కాలం అయినందున కురుస్తున్న వర్షాలకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రవేశపెడుతున్న బిసి బంధు, దళిత బంధు మరియు గృహలక్ష్మీ పథకాలు మండలంలోని అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ఎంపీపీ సూచించారు. నిరుపేదలను, అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ఆమె వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలు సభలో చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు పోరిక విజయ రాం నాయక్, జన్నారపు శ్రీనివాస్, మాచర్ల ప్రభాకర్, గొర్రె సమ్మయ్య, జాటోతు లాలు, పూజారి రమాదేవి, ఆరెందుల రాధిక కుమార్, ఎంపీడీఓ ఎండీ. ఇ క్బాల్, తహసీల్దార్ విజయ్ భాస్కర్, ఏపిఓ రాజు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**మహబూబాబాద్ పార్లమెంట్ పరిశీలకులు**
**కర్ణాటక మాజీ మంత్రి పరమేశ్వర్ నాయక్**
**ములుగు నియోజక వర్గ ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో వ్యవహరించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ పరిశీలకులు, కర్ణాటక మాజీ మంత్రి పరమేశ్వర్ నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అధ్యక్షతన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో కేసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తూ నియంతృత్వ పోకడలతో తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన పరిస్థితి తెలంగాణ వస్తే మన బ్రతుకులు మారుతాయని, మన బాధలు తీరుతాయని నమ్మిన ప్రజలను మోసం చేసిందని ఆమె తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తు మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆమె పేర్కొన్నారు. దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, రుణమాఫీ, ఉచిత కరంటు ఇస్తామని హామీ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ 2 లక్షలు, 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో పాటు నిరుద్యోగ భృతి 4 వేలు ఇచ్చి, ఖాళీగా ఉన్న 2 లక్షల పోస్టులను భర్తీ చేస్తామని ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రవళి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ఎల్‌డిఎంఆర్‌సి కో ఆర్డినేటర్ డా. అనిల్, మార్క విజయ్ కుమార్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయిబ్ ఖాన్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, లీగల్ సెల్ మరియు సమాచార హక్కు జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్నతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు మండలాల ఇంచార్జీలు

# రామప్ప కొబ్బరి కాయల వేలం పాట రూ.4,31000 లు

**గత సంవత్సరం కన్నా రూ.81 వేలు అధికం**



**వెంకటాపూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
ప్రపంచ ప్రఖ్యాతి గాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో శుక్రవారం కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి అమ్ముకొను హక్కుకు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించారు. దుగ్గొండి గ్రామానికి చెందిన జనగాం వరుణ్ కుమార్ రూ. 4 లక్షల 31 వేలు పాట పడి దక్కించుకున్నాడు. గత సంవత్సరం కన్నా ఈ సారి రూ. 81 వేలు అధికంగా ఆదాయం వచ్చింది. ఈ వేలం పాటలో స్థానిక సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, ధర్మదాయ శాఖ పరిశీలకులు, కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాస్, అర్చకులు హరీష్, ఉమా శంకర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంగపేట మండలానికి చెందిన ఇద్దరిని కస్టడీకి తరలింపు

**కోర్టు ఆదేశాల మేరకు చర్యలు ఎస్ఐ రవికుమార్**



**మంగపేట ఆగస్టు18, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని ఇద్దరు నేరస్తులు కోర్టు వాయిదాలకు హాజరు కాక పోవడంతో ఇద్దరిని అరెస్ట్ చేసి జైలుకు పంపించడం జరిగిందని మంగపేట ఎస్ఐ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగపేట మండలం తిమ్మంపేటకు చెందిన ఎస్.కె గౌస్‌పాషాపై మంగపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయిందని ఒర్టులో వాయిదాలకు వెళ్ళకుండా తప్పించుకు తిరుగుతున్నాడని అతనిపై ములుగు మెజిస్ట్రేట్ నాన్‌బెయిలబుల్ వారెంట జారీ చేయడంతో ఆయన్ను అరెస్ట్ చేసి 14రోజుల రిమాండ్‌కై పంపినట్లు ఎస్ఐ తెలిపారు. ఇతను కూడా సకాలంలో కోర్టు వాయిదాలకు వెళ్ళక పోవడంతో ములుగు మెజిస్ట్రేట్ నాన్ బెయిలబుల్ వారెంట జారీ చేసిందని ప్రతీ ఒక్కరూ కోర్టు కేసులకు ప్రతి సారి సకాలంలో వాయిదాలకు వెళ్ళాలని లేకుంటే జైలుకు వెళ్ళాల్సి ఉంటుందని ఎస్ఐ రవికుమార్ హెచ్చరించారు.

## ములుగు వార్త

# ములుగులో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**సర్వాయి పాపన్న గౌడ్‌ను స్పూర్తిగా తీసుకోవాలి**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ**



**ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
ములుగు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బట్ట మురళీ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన త్యాగం, ధైర్యం కలిగిన సర్వాయి పాపన్న గౌడ్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితమే కిలాశాపురం కోట నుండి వరంగల్ ఖిల్లా కోట నుండి గోల్కొండ కోట వరకు వశపరుచుకొని బహుజన జెండా ఎగురవేసి రాజ్యాధికారం చేపట్టి ఏడు నెలలు పరిపాలించాడని తెలిపారు. అన్ని కుల సంఘాల నాయకులను తయారుచేసి 12 మంది అనుచరులతో మొదలుపెట్టి 12 వేల గెరిల్లా సైన్యం తయారు చేసి మొగల్ చక్రవర్తి సైన్యంతో పోరాడి గెలిచి రాజు కప్పం కింద 14 లక్షల రూపాయలు కట్టి గోల్కొండ కోటను ఎక్కి రాజ్యం పరిపాలన చేశారని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వర్ రావు, యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు గాజు అజయ్, నియోజకవర్గ యూత్ కన్వీనర్ బక్కి నవీన్, బీసీ సీనియర్ నాయకులు బెజ్జంకి రఘు చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీలో శ్రవణ్‌కు బహుమతులు


**22న కేరళ కొట్టాయంలో అవార్డు అందుకోనున్న శ్రవణ్**
**తడండ్ల శ్రవణ్ కుమార్‌ను అభినందించిన కలాం ఫౌండేషన్**



**ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ఆల్ కేరళ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఇంటర్నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ కాంపిటేషన్ లో వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామానికి చెందిన తడండ్ల శ్రవణ్ కుమార్‌కు నాలుగు బహుమతులు గెలుచుకున్నారు. విలేజ్ లైఫ్ అనే అంశంలో ద్వితీయ బహుమతి, పదివేల రూపాయలు క్యాష్ అవార్డు దక్కించుకున్నారు. ఆగస్టు 22న జరగబోయే అవార్డ్ ఫంక్షన్ కొట్టాయం కేరళలోని పబ్లిక్ లైబ్రరీలో అవార్డ్ అందుకోనున్నారు. జార్ఖండ్ దన్బాద్‌లోని దన్బాద్ కెమెరా క్లబ్ వారు నిర్వహించిన డీసీసీ నేషనల్ ఫోటో కాంటెస్ట్ ఓపెన్ కలర్ విభాగంలో హానరబుల్ మెన్షన్ దక్కించుకున్నారు. ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వారి సహకారంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫిక్ కౌన్సిల్ వారు నేషనల్ ఫోటో కాంటెస్ట్ నిర్వహించారు. ఇందులో భాగంగా విజయవాడ (ఆంధ్రప్రదేశ్) రెండు థీమ్స్ పైన ఫోటోగ్రఫీ పోటి నిర్వహించారు. అందులోని థీమ్ 1, 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల విభాగంలో బెస్ట్ ఇమేజ్ అవార్డు సాధించారు. అంతేకాకుండా అందర్ స్టాండింగ్ క్లౌడ్ విభాగంలో మెరిట్ అవార్డు సాధించారు. కాగా ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నాలుగు అవార్డులు సాధించిన తడండ్ల శ్రవణ్ కుమార్‌ను కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం అభినందించారు.

# అర్హులు అందరికి పోడు పట్టాలు అందించాలి

## సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు సూది కృష్ణారెడ్డి



వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్థానిక తాహశీల్దార్ కార్యలయం వద్ద శుక్రవారం నాడు పోడు రైతులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు సూది కృష్ణారెడ్డి,నియోజకవర్గ కోకన్వీనర్ కారం పుల్లయ్యలు హాజరైయ్యారు ఈసందర్భంగా పోడు చేసుంటున్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా పోడు సాగుచేసుకుంటున్న రైతులకు పోడుపట్టాలు అందించడంలో ప్రభుత్వం అసత్వం వహిస్తుంది అని మండలంలో అనేక సంవత్సరాల నుండి పోడుసాగు చేసుకుంటున్న రైతులు అధిక సంఖ్యలో ఉంటే మండలవ్యాప్తంగా పోడుపట్టాలు ఇచ్చింది తక్కువే అని ఇన్ని సంవత్సరాల పోరాటం తరువాత పట్టాలు ఇవ్వడానికి అంగీకరించిన ప్రభుత్వం సర్వే నిర్వహించి కొంతమందికే పట్టాలు అందించి చేతులు దులుపుకునే పయత్నం చేస్తుంది అని సాగులో ఉన్నా ప్రతిఒక్క రైతుకి పట్టాలు అందించే వరకు పోరాటం ఆపేది లేదన్నారు.పోడుసాగుదారులను అటవీశాఖ అధికారులు అడ్డుకునే ప్రయాత్నం చేస్తు ఉత్సాహం చూపుతున్నారు అని దీని ద్వారా గ్రామాల్లో విద్వేషాలు రగిలే ప్రమాదం ఉందన్నారు పోడు పట్టాలు ఇచ్చేంత వరకు సాగును కొనసాగించాలని సూచించారు.కేంద్రం అమోదించిన అటవీ సంరక్షణ చట్టాన్ని వెటంనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు దీని ద్వారా సాగులో ఉన్నా రైతుల భూములు లాక్కొని కార్పోరేట్ సంస్థలకు ఇచ్చేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని ఆరోపించారు.ధర్నా కార్యక్రమం అనంతరం తాహశీల్దార్ కార్యలయంలో వినతిపత్రం అందజేశారు ఈకార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యులు వంకా రాములు, గ్యానం వాసు,పర్శిక రాంబాబు, శ్రీలత, కుర్సం మల్లయ్య,కుంజ శంకర్,ఇళ్ళ మాణిక్యం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మైలారం గ్రామం రామాలయం గుడికి 15 లక్షలు నిధులు మంజూరు చేసిన మంత్రి



**రాయపర్తి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

తొర్రూర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో మైలారం గ్రామం రామాలయం ఆలయ కమిటీ మరియు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి రామాలయం నిర్మాణానికి నిధులు అడుగగా మంత్రి స్పందించి తక్షణమే ప్రహారీ గోడకు 10 లక్షల రేకుల షెడ్డు నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేసి త్వరలో పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన వారిలో రాయపర్తి జట్పీటీసీ రంగు కుమార్ గౌడ్, సర్పంచ్ లేతకుల సుమతియాదవరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, రైతు కో అప్షన్ మెంబర్ ఆశ్రఫ్, పాషా, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బెట లక్ష్మి యాకయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడెల్లి వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు భీమ్ రెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, గుడెల్లి వెంకటయ్య, గబ్బెట కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, గాడిపెల్లి రాములు, గబ్బెట వెంకటయ్య, చిర్ర భిక్షపతి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు వెన్నుదన్నుగా బీఆర్ఎస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**సంగెం, ఆగస్టు 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రైతన్నలకు బీఆర్ఎస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటుందని పర్కాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండలం వెంకటాపురం గ్రామాల్లో శుక్రవారం వరంగల్‌జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎమ్మెల్యే ధర్మారెడ్డి పర్యటించారు. గ్రామంలో రూ. 70 లక్షలతో నూతనంగా నిర్మాణం గావించిన సీసీ రోడ్లు మహిళ ప్రాంగణం, గ్రామపంచాయితీ భవనములను ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ పూజారి ఉమా గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలతో మేలు జరుగుతుందని దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధి దిశలో మొదటిస్థానంలో నిలిపారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ కేసీఆర్‌కే పట్టం కట్టనున్నారని. ఈ దెబ్బతో ప్రతిపక్ష పార్టీలు తమ ఉనికినే కోల్పోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహిళల్లో ఆర్థికచైతన్యం పెరిగి సామాజికంగా గౌరవం దక్కేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని హామీఇచ్చారు. సమైక్య రాష్ట్రంలో వ్యవసాయాన్ని తెలంగాణలో చిన్నచూపుతో రైతు భాదను అవహేళన చేశారని. స్వరాష్ట్రం సాధించాక కేసీఆర్ రైతును రాజుగా మార్చే దిశగా కృషి చేస్తున్నాడన్నారు. అకాల వర్షాలకు నష్టపరిహారం రైతులకు అందజేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఒక్క సంగెం మండలంలోనే 718731 ఎకరాల పంట నష్టపోయిన రైతులకు రూ. 7కోట్ల 19 లక్షలు రైతులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల లింక్‌రోడ్లకు రూ.18 కోట్ల 45 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు అనంతరం వెంకటాపూర్ గ్రామంలో పంటనష్ట రైతులకుచెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ ఎన్. వెంకటేశ్వర్‌రావు, జిల్లా ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి ఆర్. నర్సింహస్వామి, జడ్పీటీసీ గూధ సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ కందకట్ల కళావతి, వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య, రైతు సమితి అధ్యక్షులు కే.నరహరి, జేడీఏ ఉషాదయాల్, మండల ఏఓ సీహెచ్‌యాకయ్య, పంచాయితీ రాజ్ డీఈ జ్ఞానేశ్వర్, ఏఈ రమేష్ స్థానిక తహశీల్దార్, ఎంపీడీఓ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కార్యదర్శుల పనితీరుపై అడీషనల్ కలెక్టర్ విచారణ



**చెన్నారావుపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

జూనియన్ పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై జిల్లా అడీషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ శుక్రవారం పరిశీలన చేపట్టారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగేళ్ల పూర్తికావడంతో వారికి 70 మార్కుల పనితీరు కేటాయించారు. అలాంటి వారి సర్వీసు క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ప్రభుత్వ ఆదేశాల మేరకు అడీషనల్ కలెక్టర్ పంచాయతీ కార్యదర్శుల యొక్క పనితీరును తెలుసుకునేందుకు మండలంలోని కాల్‌నాయక్‌తండా, కోనాపురం, జల్లి గ్రామాలను సందర్శించారు. నాటి నుండి నేటి వరకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చేసిన పనితీరుకు సంబందించిన రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులతో పాటు నర్సరీ కేంద్రాలు, పల్లె ప్రకృతివనం, వైకుంఠ దామం, శానిటేషన్, పారిశుధ్య నివారణ వంటి అనేక పథకాల నిర్వాహణ తీరు ఎలా ఉందో తెలుసుకున్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులైన కే.రాజు, వికాస్, మహేష్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భారతి, ఎంపిఓ శ్రీధర్‌రాజు, ఎస్ఐ తోట మహేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పసరలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను గీత కార్మిక సహకార సంఘం పసర రాంపూర్ సొసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరై, మాట్లాడుతూ.. నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. యుద్ధనీతి, కీర్తి, త్యాగం ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగిందన్నారు. కల్లు గీత కార్మికుల హక్కుల కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంజాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు బూర సురేందర్ గౌడ్, నాయకులు బుర్ర వేణు గౌడ్, బొమ్మగాని రమేష్ గౌడ్, బొమ్మగాని జానీ గౌడ్, బొమ్మగాని శోభన్ గౌడ్, ధోని కల మల్లేష్ గౌడ్, జక్కు మొగిలి గౌడ్, జక్కు బిక్షపతి గౌడ్, జక్కు మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణమాస పూజలు

**మహబూబాబాద్ కల్చరల్,ఆగస్టు18, ప్రభాతవార్త**

మున్సిపాలిటి కేంద్రంలో శ్రావణమాస మొదటి శుక్రవారం సందర్భంగా స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు కిటకిటలాడారు. ఉదయమే పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. నోములు చేసుకునే వారు చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు ముడుంబాయ్ లక్ష్మినారాయణచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రుక్మిణి,సత్యభామ సమేత వేణుగోపాల స్వామిని భక్తులు దర్శించుకొని తరించారు. ఈ పూజలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# బూర్గుపేట వరద బాధితులకు ప్రభుత్వ సహాయం

**ఐటిడిఏ ఫండ్ కింద 79 కుటుంబాలకు రూ. 5 వేలు,**

**79 మందికి రూ. 3700 లు విలువ చేసే సరుకులు**

**వరద బాధితులకు గృహలక్ష్మీ పథకంలో ప్రాధాన్యం**

**ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, పీఓ అంకిత్**

**వెంకటాపూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త :**

ఇటీవల కురిసిన అతిభారీ వర్షాలకు సర్వం కోల్పోయిన బూర్గుపేట వరద బాధితులకు ఐటిడిఏ పీఓ అంకిత్ ఆధ్వర్యంలో శుక్రవారం 79 మంది బాధితుకుల ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 వేలు నగదు, రూ. 4 వేలు విలువ చేసే నిత్యావసర సరుకులు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే గృహలక్ష్మీ పథకంలో వరద బాధితులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వరదల కారణంగా నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి త్వరగా అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలను చేయనుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణా రెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, సీనియర్ నాయకులు మల్క రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ శ్రీనివాస , తహసీల్దార్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.



# నడికూడ మండలంలో ఎమ్మెల్యే చల్లా పర్యటన

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

### నడికూడకు పోలీస్టేషన్ సాంక్షన్, భవనంకు నిదులు మంజూరు

**నడికూడ, ప్రభాతవార్త:**
హన్మకొండ జిల్లా నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధికారులతో పర్యటించారు. చర్లపల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, మనఊరు మనబడిలో భాగంగా 33.90 లక్షలతో ప్రాథమిక పాథమిక పాఠశాలలో పూర్తయిన మౌళిక వసతుల కల్పన పనులను ప్రారంభించారు. అలాగే రాయపర్తి గ్రామంలో 2 కోట్ల 75 లక్షలతో రాయపర్తి గ్రామం నుండి నడికూడ వరకు నూతన బీటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. నడికూడ మండల కేంద్రంలో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తర్వాత నడికూడ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు అద్యక్షతన నూతన గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ నడికూడను మండల చేసి అభివృద్ధి చేయడం జరుగుతుంది అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్నారని బిసి బందు కూడా అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణకు అదాయం వస్తుందని అర్హులందరికి 2 వేల పించను ఇవ్వడం జరుగుతుందన్నారు. నడికూడలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే మండల కేంద్రంలో డబుల్ రోడ్డు కూడా పూర్తి చేస్తామని అన్నారు. నాకు 3 వేల ఇండ్లు వచ్చాయని నడికూడకు 30 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేస్తానని చెప్పారు. అలాగే గ్రామాల్లో స్వచ్ఛత కోసం అన్ని వసతులు కల్పించడం జరిగింది దీంతో గ్రామాలు పరిశుభ్రతతో ఉంటున్నాయని అన్నారు. అదేవిదంగా స్త్రీనిధి వడ్డీలు ప్రభుత్వం పే చేయడం లేదని మహిళలు తెలుపగా స్త్రీనిది వడ్డీలు పే చేసే విదంగా చూస్తానన్నారు. నడికూడకు పోలీస్టేషన్ మంజూరయి పోలీస్టేషన్ భవనంకు 3.5 కోట్ల రూపాయలు మంజూరయినట్లు ఎమ్మెల్యే తెలపడం జరిగింది. త్వరలోనే శంకుస్థాపన చేసి భవన నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక నుండి కొత్త బిచ్చగాల్లు వస్తారని ఊర్ల పేరు తెలువని వాళ్ళు ఎమ్మెల్యే అవుతానని వస్తున్నారని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర్య, జెడ్పిటిసి కోడెపాక సుమలత, వైస్ ఎంపిపి చందా కుమారస్వామి, ఎంపిటిసి అప్పం చేరాలు, ఎంపిడివో రాజేంద్రప్రసాద్, ఎమ్మార్వో నాగరాజు, మరియు వివిద శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.





# ఉర్సు ప్రసూతి హాస్పత్రిపై నిర్లక్ష్యం తగదు

### నిరుపేద ప్రజలకు వైద్యం ఆరోగ్యం దూరం అవుతుంది

### పందులకు కుక్కలకు నిలయం అవుతున్న ప్రసూతి ఆసుపత్రి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ బాబు

**వరంగల్ ఆగష్టు 18 ప్రభాతవార్త:**
వరంగల్ లో గ్రూపు రాజకీయాలతో నగర ప్రజలకు మెరుగైన వైద్యం దూరం అవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ బాబు అన్నారు. దిన ప్రతికల్లో సామాజిక మాధ్యమాల్లో కథనాలకు స్పందించి వరంగల్ తూర్పులోని ఉర్స్ ప్రసూతి హాస్పటల్లో శుక్రవారం స్థానిక డివిజన్ బిజెపి అధ్యక్షులు శ్రీరామోజు మోహన చారి, మాచర్ల చిన్నారావులతో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా కుసుమ సతీష్ మాట్లాడుతూ నగరానికి చెందిన ఉర్సు ప్రసూతి హాస్పటల్ ఆవరణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని అసలే ప్రభుత్వ ప్రోత్సాహం లేక ఎన్నో కోట్లు ఖర్చు చేసి నిర్లక్ష్యానికి గురవుతున్న ఈ దావకాన కుక్కల ఆవాసానికి కేంద్ర బిందు వైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడున్న మంత్రి వర్యులు ఒక గ్రూపు, ఎమ్మెల్యే నరేందర్ ఒక గ్రూపులో ఉండడంతో ఆరోగ్య శాఖకు చెందిన హరీష్ రావుతో సక్యత లేకపోవడం వల్ల ఆరోగ్యనికి సంబంధించిన స్థానిక దావఖానాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని తెలియజేశారు. పేదల ప్రభుత్వం వైద్యంలో ముందంజలో ఉన్నామని గోప్పలు చెప్పే కేసిఆర్ కేటీర్ హరీష్ రావులు వరంగల్ నగరానికి పునర్ జీవరం పోసిన ఉర్సు ప్రసూతి హాస్పత్రిలో కుక్కలు పందులు స్వైర విహారం చేస్తున్నాయని పేషంట్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొత్త హాస్పత్రుల సంగతి పక్కన పెట్టి ఉన్న హస్పత్రిలో కనీస సౌకర్యాలు కలిపించాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మెరుగైన సేవలు అందించాలని అన్నారు. అండర్ రైల్వే గేట్ ప్రాంత వాసులకు సుమారు లక్ష మంది ప్రజలకు అందుబాటులో ఉండే హాస్పత్రిని నిర్లక్ష్యంగా వదిలేయడం బాధాకరం అన్నారు. ఇంటి ముందు హాస్పిటల్ అభివృద్ధి వదిలిపెట్టి కోట్లతో కొత్త హాస్పిటల్ పెడుతామణి గొప్పలు చెప్పడానికే అధాకార పార్టీ నాయకులు ఉన్నారని అన్నారు. అధికారులు అధికార పార్టీ నాయకులు తక్షణమే ప్రసూతి హాస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలని ఉమాండ్ చేశారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొని కల్లిబొల్లి మాటలు చెప్పే నాయకులకు దూరంగా ఉండాలని ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలను ప్రవేశపెట్టిన బిజెపి తరపున నిటబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, ఒంటెల ప్రసాద్, స్థానికులు దాసి అజయ్, కొండమీది యుగేందర్ షేర్ల అనిల్, ఊరుగొండ రండజిత్, గుళ్ళపెల్లి సదడానందం, పేర్న సాంబయ్య, బండారి ఉమామహేశ్వర్, చిప్పసుమన్, రాజు, రాంపల్లి రాజేష్, బజ్జూరి మల్లేశం, పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను గౌడ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ సభ్యులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బీసీ బంధు తమ గౌడ సంఘానికి కూడ అందజేయాలని, మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి, గౌడ సంఘం భవనానికి స్థలాన్ని, తాటి, ఈత చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల ప్రభుత్వం భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్దార్ పాపన్న గౌడ్ పోరాటయోధుడని, యుద్ధ వీరుడు మొఘల్ సైన్యాన్ని ఓడించిన మహావీరుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గోల్కొండ కోటను ఏలిన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుద్దామని అన్నారు. అనంతరం సంఘం నాయకులు ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపెల్లి నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గడ్డం మహేశ్వర్ గౌడ్, మాజీ అధ్యక్షులు గడదనం రాజమౌళి గౌడ్, సప్పిడి రామనర్సయ్య గౌడ్, గడ్డం సదానందం గౌడ్, చంద్రమౌళి గౌడ్, మోడెం రమేష్ గౌడ్, మండల అధ్యక్షులు కూనూర్ అశోక్ గౌడ్, కూనూర్ మహేష్ గౌడ్, ముంజ రాజేందర్ గౌడ్, గడ్డం ప్రసాద్ గౌడ్, సంతోష్ గౌడ్, సప్పిడి రాము గౌడ్, తాళ్లపెల్లి గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్ కు దమ్మంటే సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ ఇవ్వాలి

### రాష్టంలో జరిగిన అవినీతికి ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటరు

### కెసిఆర్ కుటుంబ పాలనకు ప్రజలు చరమ గీతం పాడుతరు

### మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మురలీధర్ రావు



**వరంగల్ ఆగష్టు 18 ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు దమ్మంటే సెట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ ఇవ్వాలని అప్పుడు ప్రజలు తమ ప్రతీకారం తీర్చుకుంటారని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు అన్నారు. శక్రవారం నగరంలోని ఓ బిర్యాని సెంటర్‌ను కొండ సురేఖ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సెట్టింగ్ ఎమ్మెల్యేలను కెసిఆర్ మార్చే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. రాష్టంలో కెసిఆర్ కుటుంబ సభ్యుల తో పాటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఎంతగా అవినీతి చేశారో అర్థం అవుతుందని అన్నారు. ధనిక రాష్టం అన్న కెసిఆర్ ప్రస్తుతం పుట్టబోయే పసిబిడ్డకు సైతం లక్ష రూపాయల అప్పు తయారు చేసి పెట్టాడం అన్నారు. మరోసారి కెసిఆర్ కు అవకాశం కల్పిస్తే రాష్టాన్ని తాకట్టు పెట్టడం తధ్యమని రాష్టం అభివృద్ధి చెందాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అవినీతి పాలనే ఓడిస్తుందని రాష్టంలో కేసీఆర్ ను నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని ఈ సందర్భంగా అన్నారు. వరంగల్ తూర్పు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాయి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఘనంగా సన్మానించిన పీఓ అంకిత్

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
మండలంలోని కొండాయి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాయం మీనయ్యను, మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలోని పీఓ ఛాంబర్‌లో పిఓ అంకిత్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. కొండాయిలో జంపన్న వాగు వరదల నుంచి 40 మంది విద్యార్థులను సురక్షితంగా కాపాడడం అభినందనీయమన్నారు.

గిరిజన సంక్షేమ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. మీనయ్యను ఉపాధ్యాయులంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విధుల్లో కష్టపడితే ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమలో తదితర సిబ్బంది పాల్గొన్నారు.



జనగామ వార్త

# కడియం శ్రీహరి వస్తే అవినీతి పరార్

## సిట్టింగ్ ఎమ్మెల్యేల మార్పులో స్టేషన్ ఘనపూర్ ఉంది

## ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

ప్రభాతవార్త, స్టేషన్‌ఘనపూర్, ఆగస్టు 18;

కడియం శ్రీహరి వస్తున్నడంటే గోకే వారు గికే వారు అవినీతిపరులు పారిపోవల్సిందేనని ఎమ్మెల్సి కడియం శ్రీమరి అన్నారు. శుక్రవారం ఘనపూర్‌లోని చింతకుంట్ల నరేందర్‌రెడ్డి నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు అకర్శితులై ఇతర పార్టిలనుంచి దాదాపుగా 300 మంది కడియం సమక్షంలో బీఆర్ఎస్ కండువ కప్పుకోవడం




జరిగిందన్నారు. ఘనపూర్ ప్రజలను కడుపులో పెట్టుకుని చూసుకుంటానని, ఇక గికే వారు గోకే వారు ఎవరు ఉండరు.. అంతా అభివృద్దే ఉంటుందని వాపోయారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగాపాణి, గన్ను నర్సింహులు, రజాక్, రాజేష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

ప్రభాతవార్త,ఆగష్టు 18, లింగాలఘనపూర్;



మండలకేంద్రంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మండలంలోని పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలువేసి ఘననివాళులను అర్పించి సేవలను కొనియాడారు. అలాగే నవాబుపేట గ్రామంలోనూ గౌడసంఘం నాయకులు పాపన్న జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దూసరి గణపతి, మాజీ ఎంపీపీ బోయిని శిరీష రాజు, ఎంపీటీసీ సిద్దుగౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, గౌడ ఐక్య సాధన సమితి జిల్లా అధ్యక్షులు నర్సయ్యగౌడ్, రాజేశ్వర్, మార్కెట్ డైరెక్టర్ రాజు, బీఆర్ఎస్ నియోజకవర్గం వర్కు కమిచైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, గ్రామశాఖ అధ్యక్షులు నాగపూరి రాముగౌడ్, ఉపేందర్, కర్ణకార్, మల్లేష్, మలేశం, మోహాన్, మహేష్, లక్ష్మణ్, చంద్రయ్య, భరత్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి

ప్రభాతవార్త,పాలకుర్తి, ఆగష్టు 18;



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతివేడుకలను శుక్రవారం మండలకేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు పాలకుర్తి మండలంతో పాటు ఇతర నేతలు పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. అలాగే పాపన్న గౌడ్ సేవలను తరిస్తూ రాజ్యాధికారం కోరకు పోరాటి యోదుడని కొనియాడారు. గౌడా ఐక్యవేధిక కమిటీ అధ్యక్షులు మాటూరి యాకయ్య, నాయకులు గిరగాని కుమారస్వామి, కోమురయ్య, సైదులు, పుష్పలిలా నాగన్న, రమేష్, వేంకటేశ్వర్లు, శ్రీకాంత్, కొండయ్య, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## రోడ్లు వేశారు మోరిలు మరిచారు

ప్రభాతవార్త, తరిగొప్పుల, ఆగష్టు 18;



మండల కేంద్రంలోని బుడిగ జంగాల కాలనీలో ఏడాధి క్రీతం సీసీ రోడ్లు నిర్మించారు. కానీ రోడ్డుప్రక్కన డ్రైనేజీలను ఏర్పాటు చేయడం అధికారులు మరిచిపోయారని స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీలే లేక చిన్నపాటి వర్షాలు పడిన నీరు బయటకు వెళ్ళకపోవడంతో కాలనీమొత్తం జలయనంగా మారుతుందని దీంతో ఇండ్లలోకి పాములు వంటివి రావడం జరుగుతుంది. ఇప్పటికైన అధికారులు స్పందిచి కాలనీకి మోరిలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కొరుతున్నారు.

## ఇండ్లు లేని పేదలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేస్తుంది

ప్రభాతవార్త, పాలకుర్తి, ఆగష్టు 18;



ఇండ్లు లేని పేదలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసుందని, కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, రామ్‌మోహాన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలీలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వతీరును వ్యతిరేకిస్తూ చేపిట్టన ధర్నా నిసరసన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై అసహానం వ్యక్తం చేశారు. ఇండ్లు లేని పేదలను అసరగా చేసుకోని వారిని ప్రభుత్వం మోసం చేసుందని ఆరోపించారు. సంక్షేమంలో పేదలకు న్యాయం జరగడం లేదని వాపోయారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, దొంగరి మహేందర్, శ్రీమాన్, కోటేశ్వర్, ఝూన్సీ, శ్రీకాంత్‌గౌడ్, సురేష్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

ప్రభాతవార్త, స్టేషన్‌ఘనపూర్, ఆగష్టు 18;

ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధి ఎమాత్రం ముందుకు సాగలేదని పూర్తి శూన్యంగా ఉందని విద్యుత్తు సంఘం రాష్ట్ర నాయకులు వడ్లకొండ పరశురాములు అన్నారు. శుక్రవారం మండలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అంతా అవినితి మయంగా మారిందని అరోపించారు. కేసీఆర్ రాష్ట్రన్ని అప్పుల చేశారని, ప్రజలకు ఉపయోగంగా ఎదిలేదని, ఘనపూర్ అభివృద్ధిపై ఎమాత్రం ముందుకు సాగలేదని వాపోయారు. ఘనపూర్‌లో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం తప్ప మరేది లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తను ఎమ్మెల్యేగా పోటి చేయడం జరుగుతుందని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో వడ్లకొండ యాకన్న, బందు వెంకన్న, అయిత శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.



## బహుజనుల ఆదర్శన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

ప్రభాతవార్త, జనగామ, ఆగష్టు 18;



గౌడ అఫిషియాల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బహుజనుల ఆదర్శన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా జరిపించారు. ఈమేరకు సంఘం అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ అధ్వర్యంలో వేడుకలను జనగామ ప్రధాన కూడలీలో జరిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజనులు ఎకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరుపించిర గొప్ప వీరుడు బహుజనుల ఆదర్శన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. రాబోవు ఎన్నికల్లో గౌడ్‌లకుఎక్కువ సిట్లను కెటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఉపాఅధ్యక్షులు కుర్రెముల యాదగిరిగౌడ్, గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు కన్నా పరశురాములు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడ రాజబోస్, కోశాధికారి మడిపల్లి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల ప్రభాకర్, బైరవపల్లి శ్రీనివాస్, దూడల రమేష్, రాజా సంపత్‌గౌడ్‌తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల వీరుడు పాపన్న

ప్రభాతవార్త, రఘునాథపల్లి, ఆగష్టు 18;

బడుగు బలహీన వర్గాల వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణా గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు ఎర్రెళ్ల కుమార్ అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని పురస్కరించుకుని మండంలోని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాతుడూ పాపన్నగౌడ్ లాంటి వీరుల చరిత్ర నేటి తరానికి తెలియపర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కోయ్యడ మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్యగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మడ్లపల్లి సునిత, తిప్పారపు రమ్య, బాబురావు, యాకస్వామి, బండి కుమార్, గాద మహేందర్ రెడ్డి, జేరిపోతుల సుధాకర్ రంగు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

-రాబోయే ఎన్నికల వేళ ప్రజలను మభ్యపెట్టేందుకు కొత్త పథకాలు

-బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి

-కట్టెకు కోడి కట్టి..ఖాళీ ప్లేట్లతో వినూత్న నిరసన



భూపాలపల్లి, ఆగష్టు 18, ప్రభాతవార్త

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమైందని బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఒకట్టెకు కోడిని కట్టి ఖాళీ ప్లేట్లతో ప్రధాన రహదారిపై బైఠాయించి వినూతన్న నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని సిఎం కేసిఆర్ మళ్లీ ఎన్నికలు వస్తున్నాయనే ఉద్దేశ్యంతో ప్రజలను మభ్యపెట్టడానికి కొత్త పథకాలకు శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అనేక నిధులు కేటాయిస్తున్నప్పటికీని వాటిని సక్రమంగా వినియోగించకుండా, అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా అనేక ఇబ్బందులు తలెత్తాయని, బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని కూడా స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రాంచంద్రా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిషీధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి ప్రసాద్ రావు, పట్టణ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బట్టు రవి, ఓబీసీ అధ్యక్షులు దొంగల రాజేందర్, రూరల్ మండల అధ్యక్షులు ఇచ్చంతుల విష్ణు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సత్యవతి, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్, నాయకులు తుమ్మేటి రాంరెడ్డి, గీస సంపత్, కంబాల రాజయ్య, మాచినేని రవీందర్, నాంపల్లి కుమార్, దొంగల కుమార్, శివనాత్రి వేణు, మాలతి, మండల అధ్యక్షులు జిట్టబోయిన సాంభయ్య, బుర్ర వెంకటేష్ గౌడ్, వైనా కుమార్, వేణు గోపాల్ రెడ్డి, సంఘ రఘుపతి, మణి గౌడ్, దాసరి అనిల్, జిల్లా పదాదికారులు, జిల్లా పలు మోర్చా నాయకులు, బిజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

-బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను



పరకాల, ఆగష్టు 18, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. స్థానిక అమరాధామంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పావన్న గౌడ్ జయంతి కార్యరకమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ పాపన్న పోరాటం పటిమను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. నాటి పాలకుల అరాచకాలను అణిచి వేసేందుకు పుట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. మహనీయులు ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటుపడ్డారని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆనాటి పాలకుల అరాచకాలను అణిచివేసి అణగారిన వర్గాల పేదల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేతాజీ సేవలకు ప్రతీ ఒక్కరు గర్వపడాలి..**

దేశ స్వాతంత్ర్య కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలకు ప్రతీ ఒక్కరు గర్వపడాలని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలను పట్టణంలోని అమర ధామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. యువతలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపిన మహనీయున్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మహనీయుడని, సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, పోరండ్ల సంతోష్, మార్క ఉమాదేవి రఘుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు ఎండీ బియ్యాబాని, మోలుగూరి శ్రీనివాస్, దుప్పటి సుజయ్ రానా, బొచ్చు భాస్కర్, రత్న శైలెందర్, బొచ్చు అంజి, దెయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

-ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోను అభివృద్ధి జరుగుతుందని, బిఆర్ఎస్ పార్టీ ఎలాంటి నిధులు ఇవ్వడం లేదని, అభివృద్ధి జరగటం లేదని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బాధ్యతగా వ్యవహరించే ప్రభుత్వం కేవలం వ్యక్తిగతంగా విమర్శిస్తోందన్నారు. వరదలలో కొట్టుకుపోయి చనిపోయినా వాళ్లకు, పంట నష్టానికి, ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని విమర్శించారు. బ్యాక్ వాటర్ వల్ల కొట్టుకు పోయిన ఇండ్లకు, కరెంటు విరిగినా స్థంభాల నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని ఎన్నో సందర్భాలలో ప్రభుత్వానికి విన్నపం చేయడం జరిగిందని శ్రీధర్‌బాబు తెలిపారు. కేవలం నాసిరకం చెక్ డ్యాముల నిర్మాణం వల్ల ఇంత పెద్ద నష్టం జరిగిందని ఎన్నో సందర్భాలలో సిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు దానికి సంబంధించిన అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ, ఇతర అధికారులు ఫీల్డ్ మీదకు వెళ్లి ఎంత నష్టం జరిగిందో అని చూడటం లేదన్నారు. శాస్త్రీయ పరంగా చెక్ డ్యాముల నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, మహదేవపూర్ ఎంపిపి బన్సోడ రాణిబాయి-శ్రీనివాస్, రామారావు, రామారావు, గుడాల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఝాన్సిరెడ్డి వేడుకలు

ప్రభాతవార్త,పాలకుర్తి, ఆగష్టు 18;



నియోజకవర్గా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మనుమాండ్ల ఝాన్సి రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు ఝాన్సి రెడ్డి పాల్గొని కేక్ కట్‌చేయగ యుత్ నాయకులు ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు జనగామ జిల్లా దవాఖానలోనూ నాయకులు రక్తదానం చేపట్టి ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు డి రాజేష్‌నాయక్, మండలాల యువజన అధ్యక్షులు మాదాసు హరీష్, యాకేష్, హరికృష్ణ, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

## ఇష్ట మార్ట్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన జడ్పీ చైర్‌పర్సన్

జనగామ, ఆగష్టు 18, ప్రభాతవార్త



జనగాంలో ఇష్ట మార్ట్ సూపర్ మార్కెట్‌ను జడ్పిచైర్ పర్సన్ పాగాల సంపత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోకల జమున, పిఏసిఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డిల చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇష్నమార్ట్ సూపర్‌మార్టెల్లో డిస్కౌంట్లే కాకుండా ప్రతి కొనుగోలుపైన 3 నుంచి 5 శాతం క్యాష్‌బ్యాక్ లభిస్తుందని, వేదాహాంక్ డిజిటల్ ప్రైవేటు లిమిటెడ్ వారు ప్రవేశపెట్టిన ప్రపంచంలోనే ప్రప్రథమంగా మొదలుపెట్టిన హైబ్రీడ్ మోడలే టేకా అనే అప్లిపకేషన్. ఈ అప్లికేషన్ ఈ కామర్స్, మార్కెట్ ప్లేస్ ఆఫ్‌లైన్, ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేయవచ్చు ఇలా అనేక ఆఫర్లతో అధునాతన సేవలను అందిస్తుందన్నారు.

## కమలాపూర్ సమీపంలో స్కూటీని ఢీకొన్న డిసీఎం

-వ్యక్తికి తీవ్ర గాయాలు

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 18, ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని కమలాపూర్ సమీపంలో స్కూటీని డిసీఎం ఢీకొట్టింది. ఈఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కాటారం వైపు నుంచి భూపాలపల్లి వైపు వస్తున్న డిసీఎ వ్యాన్ గణపురం మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన ఓవ్యక్తి తన స్కూటీపై కమలాపూర్ వైపుకు వెళ్తున్నాడు. ఈక్రమంలో మార్గమధ్యలో కమలాపూర్ క్రాస్ వద్ద తన స్కూటీ వాహనాన్ని డిసిఎం వ్యాన్ ఢీకొట్టింది. దీంతో స్కూటీ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయి సదరు సదరు వ్యక్తికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు అలాగే పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. కాగా గాయపడిన వ్యక్తికి చికిత్స నిమిత్తం 100పడకల ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. కానీ అతని పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు.

జయశంకర్
వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# ఏఐటియుసి మహాసభల పోస్టర్ విడుదల

*కోల్‌బెల్ట్, ఆగస్టు18, ప్రభాతవార్త*

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) 16వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సింగరేణి ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం భూపాలపల్లి ఏరియా బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈనెల 25, 26, 27 తేదీలలో 16వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలలో అనేక తీర్మాణాలు ప్రవేశపెట్టి పోరాట కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం మొండివైఖరితో ఉందని వాటిని పరిష్కరించుటకు కార్మికులు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ల పోశం, నల్ల రమేష్,



ఫర్వేజ్‌ఖాన్, మదుగాని విజేందర్, కేటికే 1 గంగసారపు శ్రీనివాస్, ఫిట్ సెక్రటరి మాటేటీ శ్రీనివాస్, ఎండి హైమద్, ఆసీఫ్‌పాష, దోర్నాల తిరుపతి, జి తిరుపతి, నవీన్, రాజేందర్, తిరుపతిరెడ్డి, కేటికే 6 పి శ్రీనివాస్, కృష్ణమూర్తి, రాంబాబు, గణేష్, ఓసీపీ 02 కరీముల్లా, అల్లి చేరాలు, నారాయణ, తోట రాంచందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసిలో పలువురి చేరిక

*కోల్‌బెల్ట్, ఆగస్టు18, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాకు చెందిన పలువురు నాయకులు శుక్రవారం ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బి జనక్ ప్రసాద్ సమక్షంలో చేరారు. భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆద్వర్యంలో గోదావరిఖనిలో ఐఎన్‌టియుసి నేత బి జనక్ ప్రసాద్ సమక్షంలో ఆదివాసీ నాయకులు బొర్ర రాంబాబు, ఊరికే నాగరాజు, పూనేం రంజిత్, మల్లిఖార్జున్, వీరకుమార్‌తో పాటు సుమారు 200 మంది చేరటం జరిగింది. కార్మికుల పక్షాన జనక్ ప్రసాద్ మంచి పనులు చేస్తున్నందున వారి నాయకత్వంలో చేరినట్లు ప్రకటించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలిపించటం కోసం పని చేస్తామని వారు వెల్లడించారు. గతంలో ఐఎన్‌టియుసి గెలిచిన క్రమంలో కార్మికులకు ఎనలేని సేవ చేయటం జరిగిందని, దీంతో ఐఎన్‌టియుసిలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఐఎన్‌టియుసి అద్యక్షుడు దాసు, బి మనోహర్, లక్ష్మిపతిగౌడ్, భూపాలపల్లి బ్రాంచీ ఉపాద్యక్షుడు జోగ బుచ్చయ్య, కార్యదర్శి సిరంగి రాజయ్య, ఫిట్ సెక్రటరిలు క్రిష్ణ, బండి వెంకటేష్, రాంచందర్, అశోక్‌లు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఏరియాలో బయోమెట్రిక్ విధానం అమలు

*కోల్‌బెల్ట్, ఆగస్టు18, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ విధానంను శుక్రవారం జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానం ద్వారా ఉద్యోగులు, అధికారులు హాజరు నమోదు చేసుకోవాలన్నారు. గతంలో కార్పోరేట్ కార్యాలయంతో పాటు జీఎం కార్యాలయంలో ఈ విధానం అమలు చేయగా ప్రస్తుతం అన్ని ఏరియాలకు చెందిన విభాగాలు, ఆసుపత్రులలో అమలు చేసేందుకు సంస్థ చర్యలు చేపట్టిందని అన్నారు. ఈ విధానం వలన ఉద్యోగులు విధులకు హాజరు నమోదు అవుతుందని, త్వరలో గనుల వద్ద ఈ విధానం అమలు చేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకటయ్య, ఏజిఎం జోతి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, సర్వే అధికారి రాజగోపాల్, ఫైనాన్స్ మేనేజర్ సీజే సురేఖ, ఏస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి, పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, జి రాజు, బి శ్యాంప్రసాద్, క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు.

## రూ.35వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*చిట్యాల, ఆగష్టు 18, ప్రభాతవార్త*



మండలం లోని గోపాలపురం గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులకు మంజూరైన రూ.35వేల విలువ సిఎం ఆర్ఎఫ్ చెక్కులను జడ్పీటీసీ గొర్రె సాగర్ పంపిణీ చేశారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దుప్పటి రజిత–శ్రీనివాస్, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రిడ్జికూలడంతో పోలీసుల ఇక్కట్లు

**-విధి నిర్వహణలో పోలీసులకు తప్పని తిప్పలు**

*టేకుమట్ల, ఆగష్టు 18, ప్రభాతవార్త*



గత నెలలో కురిసిన భారీ వర్షాలకు బ్రిడి జ కూలిపోయిన సంఘటన విధితమే, ఇది ఇలా ఉండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట గుమ్మడవెల్లి కుందనపల్లి వెల్లంపల్లి ఆరెపల్లి బండపల్లి ఏంపేడు దుబ్యాల మందలోరిపల్లి గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి పూర్తిగా స్తంభించిపోయాయి, వాగు అవతలి గ్రామాలలో ఉంటున్న ప్రజలకు టేకుమట్ల ఎంపిడిఓ, తహాశీల్దార్, పోలీస్ స్టేషన్లో పనుల నిమిత్తం రావాలంటే సుదూర ప్రయాణం తప్పడం లేదని, విధులు నిర్వహిస్తున్న పోలీస్‌లకు విధి నిర్వహణలో అనేక ఇక్కట్లు పడుతూ వాగు దాటుతున్న క్రమంలో ప్రభాతవార్త విలేఖరి కెమెరాలో బంధించాడు.

## మోరంచపల్లి బాధితులకు వంట సామాగ్రిని అందించిన గుంటూరుపల్లి ప్రజలు

**-రూ.1.30లక్షల విలువ చేసే వంట సామాగ్రి అందజేత**

**-హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

*చిట్యాల, ఆగష్టు 18, ప్రభాతవార్త*

మోరంచపల్లి వరద బాధితులకు మేమున్నామంటూ భరోసా కల్పించారు. ఊరందరికీ వంట సామాగ్రిని అందించి మండలంలోని గుంటూరుపల్లి గ్రామ ప్రజలు వారికి మనోధైర్యాన్ని కల్పించారు. సర్పంచ్ పువ్వాటి రాణి–వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామస్థులు ముందుకొచ్చి విరాళాలు అందించారు. మోరంచ గ్రామ ప్రజలకు వచ్చిన విపత్కర పరిస్థితులను ఆకలింపు చేసుకొని ప్రతి కుటుంబం స్పందించి విరాళాలు అందించారు. సమిష్టి నిర్ణయంతో రూ.1.30లక్షలు విలువ వంట సామాగ్రిని కొనుగోలు చేసి మోరంచపల్లి ప్రతి ఇంటికి వంట సామాగ్రిని పంపిణీ చేసి ఓదార్పును అందించారు. వంట సామాగ్రిని స్వీకరించిన ప్రజలు గుంటూరుపల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తూ చేతులెత్తి నమస్కరించారు. మోరంచపల్లి గ్రామ ప్రజలకు వంట సామాగ్రి అందించి వారికి మనోధైర్యాన్ని కల్పించిన గుంటూరుపల్లి సర్పంచ్ పువ్వాటి రాణి–వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ప్రజలకు జిల్లా, మండల, గ్రామాల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అభినందనలు తెలిపారు. వారు చేసిన సహాయాన్ని వేనోళ్ల పొగిడారు.



## ఘనంగా సర్దార్ పాపన్న జయంతి వేడుకలు

*చిట్యాల, ఆగష్టు 18, ప్రభాతవార్త*



బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలను గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా, మండల నాయకులు గుర్రం తిరుపతి, తడక సుధాకర్, బుర్ర చక్రపాణి, రమేష్, గాజర్ల మల్లేష్, బుర్ర రఘు, బొమ్మ శంకర్, రాజు, తిరుపతి, సత్యనారాయణ, సదానందం, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎంపిపి, జెడ్పీటీసీ

*చిట్యాల, ఆగష్టు 18, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని మూడవ అంగన్‌వాడీ నూతన భవనాన్ని ఎంపిపి దావు వినోద–వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కిషోర బాల బాలికలు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రాలలో కిషోర బాలబాలికలకు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. అనంతరం భవన ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపిటీసీ కట్కూరి పద్మ, సర్పంచ్ పూర్ణచందర్ రావు, నరేందర్, సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, కిశోర బాలబాలికలు పాల్గొన్నారు.

## ఏపీజీవీబీ కాతాదారుల సేవా కేంద్రం ప్రారంభం

*గణపురం, ఆగష్టు 18, ప్రభాతవార్త*

గణపురం మండలకేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఖాతాదారుల సేవ కేంద్రంలో కస్టమర్ సర్వీస్ సాయింట్ పుప్పాల దీపక్ సుమలత ఆధ్వర్యంలో బ్యాంక్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఏపీజీవీబీ బ్యాంకుతో పాటు అనుసంధానం శాఖ ఏర్పాటు చేసినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈసేవా కేంద్రాన్ని మండలంలోని ఖాతాదారులందరూ వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు. మేనేజర్ పూర్ణచందర్, క్యాషియర్ నిఖిల్, పోస్ట్‌మాస్టర్ సురేష్, ఏరియా మేనేజర్ చంద్రచారి, ఛానల్ మేనేజర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట కాంగ్రెస్‌పార్టీ టికెట్ కోసంమురళీనాయక్ దరఖాస్తు

*మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త*
మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ ధరఖాస్తు అందజేశాడు. శ్రావణ శుక్రవారం మంచిరోజు కావడంతో ధరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా జిల్లాలో పార్టీకోసం అహర్నిశలు కృషిచేస్తున్నానని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏ పిలుపు ఇచ్చినా అది విజయవంతం అయ్యేలా నియోజకవర్గంలో తనవంతు కృషిచేస్తున్నానన్నారు. కాంగ్రెస్‌పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నానని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ బలోపేతం కోసం అందరితో కలసి శాయశక్తులు కృషి చేస్తున్నానని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకే నేను మానుకోట అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్నానని తెలిపారు. మహబూబాబాద్



మున్సిపాలిటి అయిన మొదటి సారి మున్సిపల్ చైర్మన్‌గా నా సతీమణి భూక్య ఉమమురళీనాయక్ విధులు నిర్వహించి మానుకోటను అనేక రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటి అన్ని హంగులతో రూపుదిద్దుకుందంటే ఆ ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఆనాడు మేము చేసిన అభివృద్ధికి ప్రజలు మాకు మద్దతు నిలిచారన్నారు. కాంగ్రెస్‌పార్టీతో మా కుటుంబానికి గత 50సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు. మా తండ్రి ఆనాడు జెడ్పిటిసిగా పనిచేసి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారన్నారు. ఆనాడు చేసిన సేవలతో నేడు మా కుటుంబానికి ప్రజలు అండగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాలు తెలుసుకొని వారికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తున్నానని తెలిపారు. ఏఐసిసి అధ్యక్షుడు, పిసిసి అధ్యక్షుడిల ఆశీస్సులు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో దేవుని కృపతో, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో నియోజవకర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా పార్టీ డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, రమేష్‌చందర్‌రెడ్డి, అయ్యప్పరెడ్డి, ఉమామురళీనాయక్, ఫరుక్‌ఖాన్, నాయకులు తదితరులు ఉన్నారు.

-----



మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా సర్దార్‌పాపన్న జయంతి

*మహబూబాబాద్ ( నెహ్రూసెంటర్) ఆగస్టు 18 (ప్రభాతవార్త):*



గౌడసంఘం అధ్వర్యంలో శుక్రవారం జిల్లాకేంద్రంలోని గౌడ కమ్యూనిటిహాల్‌లో బహుజన నాయకుడు సర్దార్‌పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి పాపన్న చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళ్లులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పల్లెసత్యయ్య, పంజాల మధు, చీకటిరమేష్, మండ కుమారస్వామి, పంజాల శ్రీనివాస్, వెలిశాల కుమారస్వామి, పల్లెసురేందర్, సుదగాని రవి, వడ్లకొండ బోసు, దేశగాని రమేష్, మదత వీరస్వామి, అగపాటి శ్రీనివాస్, పల్లె సందీప్‌గౌడ్, కాంచని శంకర్, పల్లె మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## సెల్‌ఫోన్ పోయిందని అధైర్యపడొద్దు

*మరిపెడ, ఆగస్టు18, ప్రభాతవార్త*



ఇక నుండి సెల్‌ఫోన్ పోయిందని వినియోగదారులు ఎవరుకూడా అధైర్యపడొద్దని సిఐ రాజు అన్నారు. శుక్రవారం మరిపెడ సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తాజాగా కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటి రిజిస్టర్‌లో వివరాలను నమోదు చేస్తే ఫోన్ ఎక్కడుందో తెలుసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. సిఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్‌పోయిన వ్యక్తి సంబందిత పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయాలని తెలిపారు. నేటి కాలంలో సైబర్‌నేరాలు అధిక మవుతున్నందున ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మీ ప్రాంతాలలో ఎవరైనా అనుమానిత, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. ఆయన వెంట ఎస్సైలు పవన్‌కుమార్, ఎన్.జీనత్ తదితరులు ఉన్నారు.

## మోకుదెబ్బ జిల్లా అధికార ప్రతినిధిగా వీరభద్రంగౌడ్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు18, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా మోకుదెబ్బ అధికార ప్రతినిధిగా లింగాల వీరభద్రం నియామకం అయ్యాడు. సంఘం జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బుడిగె వీరభద్రసేనగౌడ్‌లు శుక్రవారం నియామకం చేపట్టారు. వీరభద్రం గౌడ్ మాట్లాడుతూ.. గౌడహక్కుల కోసం నిరంతరం కృషిచేస్తానని, సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు మద్యల శ్రీనివాస్‌గౌడ్, కార్యనిర్వహక అధ్యక్షుడు బుర్ర రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం సమ్మయ్యగౌడ్, తండా వినోద్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట మండల ఎస్టిసెల్ అధ్యక్షునిగా నారాయణ

*మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త*



మహబూబాబాద్ మండల ఎస్టిసెల్ అధ్యక్షునిగా కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికోసం, గెలుపుకై నిరంతరం శ్రమిస్తున్న గడ్డిగూడెం తండాకు చెందిన ధరావత్ నారాయణను శుక్రవారం ఎన్నుకున్నట్లు కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ తెలిపాడు. ఈసందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి మరింత కృషిచేస్తానని తెలిపాడు. నా నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పి నేత బట్టి విక్రమార్క, జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా ఎస్టిసెల్ చైర్మన్ బోడ రవినాయక్, ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకటోనాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నాటి చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలి



*మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త*
స్వాతంత్ర్య సమరం నాటి పోరాటాలను నేటి తరాలకు వారికి తెలియజేయాలని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి అన్నారు. మేరా మిట్టి-మేరా దేశ్ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులైన రాపర్తి యాదగిరితోపాటు ధర్మారపు పాపమ్మ, చిదిరాల కళావతిలను శుక్రవారం నాయకులతో కలసి సన్మానించారు. నాటి పోరాటంలో ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత నేటి సమాజంపై ఉందన్నారు. వారు స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాల ప్రతిఫలంగానే నేడు మనం సుఖశాంతులతో జీవించగలు గుతున్నామని అన్నారు. అట్టి అమరవీరుల ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మార్నేని వెంకన్న, ఎడ్ల వేణుమాధవ్, డిఈ ఉపేందర్, టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్, శానిటైజింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, సిబ్బంది సింగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి తహశీల్దారుగా సునీల్‌కుమార్

*కురవి, ఆగస్టు18, ప్రభాతవార్త*



కురవి తహశీల్దారుగా ఉప్పల సునీల్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గత కొన్నిరోజులుగా ఇంచార్జ్ తహశీల్దారుగా రఫియుద్దీన్ నుండి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలందరికి అందుబాటులోఉంటూ విదులు నిర్వహిస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది సకాలంలో కార్యాలయానికి చేరుకొని విదులు నిర్వహించాలన్నారు. మండలంలో భూ సమస్యలు ఉన్న రైతులు ఎవరైనా ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. మండలంలో ఉన్న రెవెన్యూ సమస్యలన్నింటిని పరిష్కరిస్తానన్నారు.

### చైల్డ్ హెల్ప్‌లైన్ సెంటర్ దరఖాస్తుదారులు అభ్యంతరాలు తెలపాలి

*మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త*
జిల్లా మహిళ శిశుసంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధ్వర్యంలో చైల్డ్ హెల్ప్‌లైన్‌లో ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితాను జిల్లా సంక్షేమ కార్యాలయంలో నోటీసు బోర్డులో పెట్టడం జరుగుతుందని అభ్యంతరాలు ఉన్నవారు తెలుపాలని జిల్లా సంక్షేమ అధికారి హైమావతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణయే లక్ష్యం

*గార్ల, ఆగస్టు18 (ప్రభాతవార్త):*
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల పరిరక్షణయే లక్ష్యంగా టిఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.యాకూబ్ అన్నారు. శుక్రవారం జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, ముల్కనూరు, సీతంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కెజిబివి, తదితర పాఠశాలలో సంఘం సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ డిఏలను విడుదల చేయాలని, పిఆర్సి నియమించి ఐఆర్‌ను ప్రకటించాలని, సిపిఎస్ విధానం రద్దు, పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని సమస్యల పరిష్కారించేంత వరకు దశలవారిగా ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో మాచర్ల సుందర్‌కుమార్, భాస్కర్‌రావు, షరీఫ్, మురళి, సుబ్బారావు,, కార్యదర్శులు సుశీల, స్వర్ణకుమారి, తదితరులున్నారు.

## ఘనంగా నెహ్రూవిగ్రహ పున:ప్రతిష్ట భూమిపూజ

*గార్ల, ఆగస్టు18 (ప్రభాతవార్త):*
మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో పండింట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహ పున:ప్రతిష్ట భూమిపూజను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, మాజీఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, సీనియర్ నాయకులు గుండా వెంకటరెడ్డి, స్త్రీశక్తి జాతీయ అవార్డు గ్రహిత శంషాద్‌బేగం భూమిపూజలో పాల్గొన్నారు. నేషనల్ రెడిమెడ్ డ్రెస్ షాపు, మెడికల్ షాపు ప్రొపరేటర్ బాణోత్ హతిరాం 25వేల రూపాయలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. స్వచ్ఛందంగా హతిరాంనుసన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, కందునూరి శ్రీనివాస్, కందునూరి ఈశ్వరలింగం, గిరిప్రసాద్, సక్రు, కృష్ణారెడ్డి, గిన్నారపు మురళి తారకరామారావు, భూక్య నాగేశ్వరావు, బాపనపల్లి సుందర్, దీకొండరాము, కోలకుమార్, జెన్న య్య, గాజుల కృష్ణ, గుగులోత్ హరి, రాములునాయక్, పృద్వినాయక్, మెరుగు వినోద, కాసింబి, వెంకటేశ్వర్లు, భిక్షపతి, తదితరులున్నారు.

## ఆదర్శమూర్తి సర్వాయి పాపన్న



*మరిపెడ, ఆగస్టు18, ప్రభాతవార్త*
నేటి యువతీ యువకులకు ఆదర్శమూర్తిగా పేరొందిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అని బిజెస్పి జిల్లా అధ్యక్షుడు తేజావత్ అభినాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొరల పాలనకు చరమగీతం పాడిన ధీరుడు సర్వాయిపాపన్న అని కొనియాడారు. 300సంవత్సరాల క్రితం మొగల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజనుల వర్గాల శ్రేయస్సు కొరకు తన ప్రాణాన్ని పణంగా పెట్టిన మహావీరుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవిత, అఖిల్, జానీ, వీరన్న, పాపులు, మురళి, గవాస్కర్, వినోద, సాదిక్ పాల్గొన్నారు.

## రామాలయానికి భూపాల్‌నాయక్ విరాళం



*కురవి, ఆగస్టు18, ప్రభాతవార్త*
మండలంలోని తట్టుపల్లి గ్రామంలో రామాలయం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో కిసాన్ పరివార్ అధినేత భూపాల్‌నాయక్ రూ.2లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ బాధ్యులు, గ్రామస్తులు భూపాల్‌నాయక్ సేవానిరతిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ముమ్ముందు నియోజకవర్గంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు.

# బహుజనుల వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న

నెల్లికుదురు, ఆగస్టు 18, ప్రభాతవార్త



బహుజనులకోసం పోరాటం చేసిన చేసిన మొఘలు చక్రవర్తలను గడగడలాడించిన విప్లవ వీరుడు, బహుజనుల కోసం పోరాటం చేసిన గౌడ కులస్థుల అణిముత్యం సర్దార్ సర్వాయిపాపన్న అని పలువురు వక్తలు ప్రసంగించారు. పాపన్న విగ్రహా కమిటీ ఆధ్వరర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి 373వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిదులతోపాటు పలువురు గౌడసంఘం నాయకులు మాట్లాడుతూ....'ఈ యుద్దాలు వద్దురా కొడుకా...మనది గీత వృత్తి, అది చేసే బతుకాలీ' అని తల్లి పాపన్నతో అన్నప్పుడు పాపన్న తల్లితో 'తాటి చెట్టు ఎక్కితే ఏమొస్తదమ్మా..ముంత కల్లు తప్ప, కొడితే గోల్కొండను కొట్టాలి రాజై పాలించాలని అన్న పాపన్న మాటలు యావత్తు గౌడ జాతికే గొప్పతనం అన్నారు. 1650లో ఆగష్టు 18న ప్రస్తుత స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఖిలాషపురంలో జన్మించిన పాపన్న అసాధరణంగా ఎదిగి చరిత్ర సృష్టించి గౌడ జాతితోపాటు బహుజనులకు ఆదర్శం అయ్యాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఉప సర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య గౌడ్, ఎస్సై క్రాంతి కిరణ్, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, నాయకులు రామచంద్రయ్య గౌడ్, గడ్డం యాలాద్రీ గౌడ్, బందారపు సుధాకర్ గౌడ్, సూధగాని ఉపేందర్ గౌడ్, క్రిష్ణయ్య గౌడ్, గుండ్లపెల్లి బిక్షం గౌడ్‌లతోపాటు బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బెల్లం, పటిక పట్టివేత నిందితుడు అరెస్టు : ఎస్సై క్రాంతి కిరణ్

నెల్లికుదురు, ఆగష్టు 18, ప్రభాతవార్త



అక్రమంగా నిల్వ ఉంచిన నల్లబెల్లం, పటికను పట్టుకుని నిందుతున్ని అరెస్టు చేసినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ...తమకు అందిన నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని తిమ్మతండాకు చెందిన గుగులోతు నరేష్ ఇంటిలో ఉదయం పోలీసులు తనిఖీ నిర్వహించిన క్రమంలో ఇంటిలో నిల్వ ఉంచిన రూ.1లక్ష విలువైన 20 భస్తాల నల్లబెల్లం (10 క్వింటాలు), 1 భస్తా పటికను పట్టుకుని స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతోపాటు పోలీసు యాకస్వామి, హోంగార్డు రఘు తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి

తొర్రూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వీరబద్రియ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా తొర్రూరు పట్టణానికి చెందినమహంకాళి భూపతి శుక్రవారం మల్లాపూర్ లోని అంబేద్కర్ భవన్లో జరిగిన ఎన్నికల్లో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబద్రియ కుల సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తన ఎన్నికకు సహకరించిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తనను గుర్తించి ఎన్నుకున్నందుకు ఎల్లవేళలా కుల సంఘం బాధ్యులకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

## పాపన్న జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

ఇనుగుర్తి, ఆగస్టు 18, ప్రభాతవార్త



నిజాం నిరంకుశ పాలనపై ఉక్కుపాదం మోపి, సబ్బండ వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించిన పోరాట యోదుని జయంతిని పురస్కరించుకుని ఆగష్టు 18న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని మండల కాంగ్రేస్ నాయకులు బైరు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల కేంద్రాల్లో సర్వాయ్ పాపన్న విగ్రహాలను నెలకొల్పాలని, పాపన్న జీవిత చరిత్రను విద్యార్థుల పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు.

## ప్రజాచైతన్య భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి: ఎడవల్లి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 18 - ప్రభాతవార్త:

ప్రజాచైతన్య భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు., ఈ నెల 23వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో భారీ బహిరంగ సభజరగనుందని చెప్పారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి, ఏఐసీసీ నుంచి నాయకులు పాల్గొంటారని, 23వ తేదీ ఉదయం 10 గంటలకు ఈ సభ ఉంటుందని, కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పట్టణ, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## గౌడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో అన్నదానం

తొర్రూరు రూరల్, ఆగస్టు18, ప్రభాతవార్త



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా డివిజన్‌లోని గౌడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఐజేయు జాతీ కౌన్సిల్ మెంబర్ దూలం శ్రీనివాస్‌గౌడ్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు అండెం క్రిష్ణ, గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్‌గౌడ్, నాగపురి అశోక్‌గౌడ్‌లు మాట్లాడుతూ.. కుల, మత వివక్ష లేకుండా అన్నివర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే స్ఫూర్తితో పోరాడటం సర్వాయి పాపన్న ఆనాడే మనకు నేర్పిన విద్య అన్నారు. గౌడులందరు ఐకమత్యంతో ఉండి భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నింపాలన్నారు. సర్వాయి పాపన్న 373వ జయంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలోఈజీఎస్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణగౌడ్, గోపా మండల అధ్యక్షుడు రాయపల్లి యాకయ్యగౌడ్, జర్నలిస్టులు చికటి శ్రీనివాస్‌గౌడ్, మెరుగు రమేష్‌గౌడ్, పల్లె దయాకర్‌గౌడ్, నిమ్మల రవిగౌడ్, పులి సతీష్‌గౌడ్, బొలగాని రవిగౌడ్, చీకిటి వీరన్నగౌడ్, సుమంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల తహాశీల్దార్‌గా సూర్యనారాయణ

ఇనుగుర్తి, ఆగష్టు 18, ప్రభాతవార్త



మండల నూతన తహాశీల్దార్‌గా తోట సూర్యనారాయణ శుక్రవారం బాద్యతలు స్వీకరించారు. కాగ ఇప్పటి వరకు తహాశీల్దార్‌గా విధులు నిర్వహించిన మహ్మద్ అలీ వరంగల్ అర్డీఓ కార్యాలయానికి బదిలీ కావడంతో, తొర్రూరు ఆర్డీఓ కార్యాలయంలో డిఏఓగా విధులు నిర్వహిస్తున్న సూర్యనారయణ మండల తహాశీల్దార్‌గా విదుల్లో చేరారు. ఈ సందర్భంగా పలువురు తహాశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్నేషనల్ బ్యాంటిమెంటన్ కోచ్‌గా రాజేందర్

ఇనుగుర్తి, ఆగష్టు 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో పిఈటిగా విదులు నిర్వహిస్తున్న కొమ్ము రాజేందర్ కోటక్ ఇండియా బ్యాంటిమెంటన్ ఇంటర్నేషనల్ సీరిస్ 2023 కోచ్‌గా నియామకమైయ్యారు. ఈ సందర్భంగా పలువురు పిఈటిలు, గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## బడుగుబలహీన వర్గాల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ పాపన్న

**-జేఏసీ గౌరవ అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్**

**-అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా జయంతి వేడుకలు**

భూపాలపల్లి (అంబేద్కర్ సెంటర్), ఆగష్టు 18, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జేఏసీ గౌరవ అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ కొనియాడారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించగా ఇట్టి వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..అణగారిన కులాలను ఏకం చేసి ఐకమత్యంతో పోరాటం చేస్తే తప్ప అగ్రకులాలను ఎదురించలేమని అప్పటి రోజుల్లో పాపన్న గౌడ్ పోరాటం చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ని ఏప్రభుత్వాలు పట్టించుకోలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ నేతృత్వంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపునిస్తున్నారని కూడా స్పష్టం చేశారు. సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు ఆయన జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో పులి వేణుగోపాల్ గౌడ్, వేముల మహేందర్ గౌడ్, బుర్ర సదానందం గౌడ్, సాంభయ్య, సమ్మయ్య గౌడ్, ప్రభాకర్ గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బాధితులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను ఇస్తాం: ఎమ్మెల్యే

కొత్తగూడెం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:

గతంలో కొత్తగూడెం రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఇళ్లు కోల్పోయిన బాధితులకు త్వరలోనే హెడానడఫీస్ పరిసరాల్లో స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టిస్తామని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో బాధితులతో ఆయన మాట్లాడారు. తాను మాటిస్తే అది రామబాణం లాంటిదని, పేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యమ దళపతి మురళి వర్ధంతి

**కొత్తగూడ ఆగస్టు 18 ప్రభాతవార్త**

సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ దివంగత దళనేత మురళి 21వ వర్ధంతి సంధర్భంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ శుక్రవారం న్యూడెమొక్రసీ పాకాల కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మురళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా పుల్లన్న మాట్లాడుతూ యేడాది క్రితం గుండాల మండలం రోల్లగడ్డ వద్ద పోలీసు ఎన్‌కౌంటర్‌లో అసువులు బాసిన మురళి ఆదివాసీ గిరిజన పేద ప్రజల సమస్యలపై వారి హక్కుల రక్షణకై అలుపెరుగని పోరాటాన్ని నిర్వహించాడని కొనియాడారు. వేల ఎకరాల పోడు భూములను పేద ప్రజలకు పంచి పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు బూర్క బుచ్చిరాములు, గట్టి సురేందర్, ఐఎఫ్టియు కొత్తగూడ ఏరియా కమిటీ కార్యదర్శి రాజమల్లు, గట్టి వెంకన్న, పూర్ణచందర్, మంగన్న, లక్ష్మయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణ శుక్రవార ప్రత్యేక పూజలు

**గూడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త**

నిజ శ్రావణమాసపు తొలి శు క్రవారం రోజు స్థానిక దేవాలయాల్లో భక్తులు సందడి చేసారు. ఈమేరకు శివాలయం, లక్ష్మీనారాయణస్వామి ఆలయం, బద్ది పోచమ్మ, గంగమ్మతల్లి ఆలయాలలో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. మహిళలు పవిత్రంగా భావించే శ్రావణమాసంలో ఆలయాలకు వెళ్లడమే కాకుండా ఇళ్లల్లో కూడా లక్ష్మీ దేవి పూజలు చేస్తారు. వాస్తవానికి అధిక శ్రావణమాసంలోనే స్థానిక కొన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈనెల 17న నిజశ్రావణం ప్రవేశించడంతో తొలి శు క్రవారం ప్రత్యేకతను సంతరించుకుంది. బద్ది పోచమ్మతల్లికి, గంగమ్మతల్లికి అభిషేకాలు చేసి అర్చనలు చేసారు.



## ఎఫ్ఏల నూతన కమిటీ ఎన్నిక



**కొత్తగూడ ఆగస్టు 18 ప్రభాతవార్త**

ఉపాధి హామి పథకంలో విదులు నిర్వహిస్తున్న కొత్తగూడ మండల ఫీల్డ్ అసిస్టెంట్‌లు నూతన సంఘం ఏర్పాటు చేసి మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దనసరి శ్రీరాములు, ప్రధానకార్యదర్శి మద్దెల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షులు సంగి సోములు, సహాయ కార్యదర్శి గందసిరి విజేందర్, కోశాధికారి గాదరి ఉపేందర్, కార్యవర్గ సభ్యులు గట్టి వినయ్ కుమార్, కంగల రాజు, కుంజ లక్ష్మీనారాయణ, మేడ సుధాకర్, పర్షిక రవీందర్, బొళ్ళం భాగ్యమ్మలను ఎన్నుకున్నట్లు శ్రీరాములు తెలిపారు.

## చరవాణిని బాధితుని చేతికి అందించిన పోలీసులు

**కొత్తగూడ ఆగస్టు 18 ప్రభాతవార్త**

గుండాల గ్రామానికి చెందిన ఇరుప పొట్టయ్య అనే వ్యక్తి ఇటీవల కొత్తగూడ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఒక పెళ్లికి హాజరయ్యే క్రమంలో పొట్టయ్య చరవాణి పోగొట్టుకోవడంతో ఆయన వెంటనే కొత్తగూడ పోలీస్ స్టేషన్ ని సంప్రదించగా సిఈఐఆర్ యాప్ ద్వారా తన చరవాణి ని చాకచక్యంగా కనిపెట్టి శుక్రవారం గూడూరు సిఐ ఫణిధర్ చేతుల మీదుగా పొట్టయ్యకు అందజేశామని ఎస్సై నగేష్ తెలిపారు.



## పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు మరియు నట్టల నివారణ మందు పంపిణీ



**పర్వతగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

పశుసంవర్ధన శాఖ మరియు పశు గణభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు మరియు గర్భకోశ వ్యాధి నిర్ధారణ, చూడి పరీక్షలు, నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం వడ్లకొండ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రకాష్ ఏడి మండల పశువైద్య అధికారి డాక్టర్ నరేష్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది అమరావతి, గోపాల మిత్రులు రఘువీర్(సూపర్వైజర్), వెంకన్న, ఉపేందర్, కుమార్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన వర్గీకరణ సరికాదు



**ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక లంబాడా న్యాయవేదిక ములుగు జిల్లా ఆధ్వర్యంలో ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరిక శ్యామల్ నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా లంబాడీ న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు అజ్మీర మంజీ నాయక్ మాట్లాడుతూ గిరిజనులను వర్గీకరణ చేయాలని, గిరిజనుల మధ్య ఐక్యతను దెబ్బ తీయాలనే కుట్రతో రేవంత్ రెడ్డి మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే గిరిజన వర్గీకరణ చేస్తామని ప్రకటించడం దుర్మార్గమైన చర్యని ఆయన తెలిపారు. గిరిజన వర్గీకరణపై తప్పుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు కోరే రవి యాదవ్, సామాజిక రజక సంఘం జిల్లా అధ్యక్షులు గూడెల్లి ఓదెలు, ఒడ్డాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులపై అవగాహన



**గూడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త**

గూడూరులోని హోమియో డిస్పెన్సరీ వారి ఆధ్వర ్యంలో మండలంలోని అయోధ్యాపురం హైసూ ్కల్, ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు సీజనల్ వా ్యధుల పట్ల అవగాహన కలిగించారు. ఈమేరకు శుక్రవారం ఆయా పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమంలో వర్షాకాలం సీజన్‌లో సంభవించే వ్యాధులు వాటి నివారణ, జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా 203 మంది విద్యార్థులకు హోమియో మందులు పంపిణి చేసినట్లు వైదా ్యధికారిణి రజిత తెలిపారు.

## గూడూరులో దొంతి జన్మదిన వేడుక



**గూడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు దొంతి మాధవరెడ్డి జన్మది నవేడుకను యూత్ కా ంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనం తరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు, యూత్ అధ్య క్షుడు బొల్లికొండ మధు, అ ర్రెం వీరస్వామి, ఎడ్ల నరేష్‌రెడ్డి, బాలాజి, రవి, పూజరి శంకర్, గడిల రమేష్, హెచ్చు శివకృష్ణ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

**గూడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త**

మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన చెన్న వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను అక్కడి యంగ్ ఇండియా సేవాసమితి ప్రతినిధులు శుక్రవారం పరామరి ్శంచారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 50 కేజీల బియ ్యం అందజేసారు. కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు భూక్య మంగీలాల్, మైదం రాజు, మన్మోహన్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహం సందర్శించిన తహసిల్దార్

**గూడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త**

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలోని గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు అనుబంధంగా నిర్వహిస్తున్న వసతిగృహాన్ని తహసిల్దార్ అశోక్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతిగృహ పరిసరాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. డైనింగ్‌హాల్‌ను పరిశీలించి పరిశు భ్రతను ఖచ్చితంగా పాటించాలని కోరారు. బాలికలకు వడ్డించిన ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం బాలికలతో మాట్లాడి వసతిగృహ నిర్వహణతీరును అడిగి తెలుసుకున్నారు.

# బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

తొర్రూరు,ఆగస్టు 18,ప్రభాతవార్త,కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమ సమాజ నిర్మాణ స్ఫూర్తితో బహుజన విప్లవ వీరుడు పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆనాడే పోరాడడం గొప్ప విషయమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని గౌడ, కౌండిన్య సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు గౌడ్ కె.కుమార్ గౌడ్ ల అధ్యక్షత నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 373 జయంతి ఉత్సవాల సందర్భంగా విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ధీరత్వానికి సర్వాయి పాపన్న గౌడ్ నిదర్శనం అన్నారు.తెలంగాణ స్వయం పాలనలో సబ్బండా వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం వేలాది మంది దళిత బహుజన బిడ్డలకు నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా స్వరాష్ట్రంలో పాపన్న గౌడ్ ఆశయాలను అమలు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వర బాబు,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ హరిప్రసాద్ రావు,పీఆర్ స్టేట్ డైరెక్టర్ లింగాల వెంకట నారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్



సురేందర్ రెడ్డి,బియర్ ఎస్ మండల అధ్యక్షుడు సీతారాములు,గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్,శామకూరి ఐలయ్య, గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ చీకటి శ్రీనివాస్ గౌడ్,గోపా మండల అధ్యక్షుడు రాయపల్లి యాకయ్య, తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు గౌడ కౌండిన్య సర్దార్ సర్వాయి పాపన్న పరపతి సంఘ ప్రధాన కార్యదర్శి కోశాధికారులు మరియు గౌరవ గౌడ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 59జీవో కింద ఇండ్లు నిర్మించుకున్న వారు నగదు చెల్లించాలి



**మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 59జీవో కింద ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారు మూడు వాయిదాలలో నగదు చెల్లిం చాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్ర వారం జిల్లా కేంద్రంలోని కాకతీయ కాలనీలోని సిగ్నల్ కాలనీలో 59జీవో ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారితో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. సదరు ఇంటి యజమాని యాకయ్యతో మాట్లాడుతూ 125గజాలకు పైగా ఉన్న వారికి ముందుగానే నోటీస్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం మూడు దఫాలుగా నగదు చెల్లించేలా అంగీకారం తెలిపినందున ఇది చక్కని అవకాశంగా భావించాలన్నారు. ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సిన వారిని ముందుగా నగదు చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటి క్రమబద్ధీకరణకై మూడు దఫాలలో చెల్లింపులు చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, జిల్లా భూరికార్డుల సర్వే అధికారి నర్సింహామూర్తి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, సర్వేయర్ సంజీవ, 59జీవో సెక్షన్ అధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ఎంపికైన విద్యార్థులకు ప్రవేశాలు

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

ములుగు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ఏటూర్‌నాగారం ఐటీడీఏలో గత జూన్ నెలలో విద్యార్థులను లక్కీడ్రా ద్వారా పీవో అంకిత్ ఎంపిక చేయడం జరిగింది. ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠశాలలో ప్రవేశాలు జరగకపోవడంతో పలు మార్లు విద్యార్థుల తల్లిదండ్రులు పీవో అంకిత్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పీవో అంకిత్ విద్యార్థుల ప్రవేశాల విషయమై చొరవ చూపుతూ శుక్రవారం విద్యార్థులకు తల్లిదండ్రుల కోరిక మేరకు ఆయా పాఠశాలలో ప్రవేశాలు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పీవో అంకిత్ మాట్లాడుతూ ములుగు జిల్లా నుండి 60 మంది విద్యార్థులను మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 27 మంది విద్యార్థులను తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ఆయా ఆయా పాఠశాలలో ప్రవేశాలు కల్పించడం జరిగిందని పీవో అంకిత్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీడీ పోచం, ఏటిడివో దేశీరాం, పీజీహెచ్‌ఎం లు కె.శ్రీనివాస్, డి. రేవతి, ఏఏసీఎంవో పీఎంఆర్‌సీ వాగ్య, పరిపాలనాధికారి వై. కిరణ్ కృష్ణారావులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ప్రాజెక్టు సందర్శన



**పర్వతగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెడ్డి ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారు పర్వతగిరి మారి సంస్థ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. ప్రజ్వల్ వారు చేస్తున్న కార్యక్రమాలను, నర్సరీని సందర్శించి ఏమేమి మొక్కలు పెంచుతున్నారు అని తెలుసుకున్నారు.ప్రజ్వల్ సంస్థ వారు 15600 మంది రైతులకు అందిస్తున్న సేవలకు గాను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి మహిళా సంఘానికి వర్మి కంపోస్ట్ తయారీ ప్లాస్టిక్ బెడ్లను, డబ్ల్యూడబ్ల్యూ-బిసిఐ ప్రాజెక్ట్‌లో ఉన్న ఉత్తమ రైతులకు డెమో కిట్‌ను కూడా అందించారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ వారు రాంపూర్ డంపింగ్ యార్డులో తయారు చేసిన సిటీ కంపోస్ట్‌ని ప్రజ్వల్ సంస్థ దారు తీసుకు వచ్చి ప్రాసెస్ చేసి రైతులకు అతి తక్కువ ధరకు అందిస్తున్నారు.దానికి వరంగల్ గోల్డ్ అని నామకరణ చేసి పోస్టర్‌ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసివో సంజీవ్ రెడ్డి, డిఆర్‌డిఏ పిడి సంపత్ రావు, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ వంశీకృష్ణ, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపిడివో సంతోష్ కుమార్, ఎంపివో శ్రీనివాసులు, ప్రజ్వల్ అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రకాష్ రావు, నవజీవన సొసైటీ అధ్యక్షులు వెంకన్న, ప్రజ్వల్ సిఈవో రామమూర్తి, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్, ప్రాజెక్టు మేనేజర్ ఇన్నరెడ్డి, పియు మేనేజర్ శ్రీధర్ తిటి, వర్షిణి, మానస సంస్థ సిబ్బంది, మహిళా సంఘాలు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎబీవీ విద్యార్థులు



**ప్రభాతవార్త, జనగామ ప్రతినిధి, ఆగస్టు 18;**

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు జనగామ జిల్లా ఎబివి కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని కళాశాల పీడీ డాక్టర్ టి కళ్యాణి,ప్రిన్సిపల్ డాక్టర్ ఏ నర్సింహులు తెలిపారు.ఈమేరకు శుక్రవారం కళాశాలలో ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని సూచించడం జరిగింది.ఇందులో జీ ఉదయ్, జీ ప్రశాంత్, 1500 మీటర్ల నుంచి 800 మీటర్ల రన్నింగ్‌లో, ఈబన్ని 800 మీటర్ల రన్నింగ్ ఎంపికైనారు.వీరు ఈనెల 20వ తేదిన హైదరాబాద్‌లో జరుగు రాష్ట్ర సాయి పోటీల్లో పాల్గొనం జరుగుతుందని తెలిపారు. వీరిని అభినందించినవారిలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కలువల శ్రీనివాస్, అధ్యపకులు రాజేష్ తదితరులు ఉన్నారు.

# నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్‌లో జిల్లాను ముందంజలో ఉంచాలి



**మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త:**

నేషనల్ హెల్త్‌ప్రోగ్రామ్స్‌లో మహబూబాబాద్ జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా వైద్యాధికారి అంబరీష జిల్లా వైద్యులను కోరారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైద్యరంగంలో జిల్లాను ప్రథమస్థానంలో నిలిపేలే వైద్యులు కృషిచేయాలన్నారు. వైద్యులందరు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మెటర్నల్ చైల్డ్‌హెల్త్ సర్వీస్‌లో 12వారాల్లో గర్భిణీ స్త్రీలను నమోదు చేసుకోవాలని, ఐఎఫ్‌ఏ టాబ్లెట్‌లను అందించాలన్నారు. రెండు వారాలు మించి దగ్గు ఉన్నట్లైతే ప్రతి ఒక్కరిని క్షయవ్యాధి పరీక్ష చేయించుకునేలా చూడాలన్నారు. వర్షాకాలంలో ఎక్కువగా కీటకజనిత వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో మురళీధర్, ఉమాగౌరీ, ప్రోగ్రాం ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, డిపియం ఉక్కుద్దీన్, డిప్యూటి డెమో కెవి రాజు, మంగమ్మ, వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం షాపులకు దరఖాస్తుల వెల్లువ

**17నాటికి 865దరఖాస్తులు**

**చివరి రోజు భారీగా క్యూ కట్టిన జనం**

**అర్ధరాత్రి వరకు దరఖాస్తులు స్వీకరించే అవకాశం**

**మల్లంపల్లి, చెల్పూర్, జంగాలపల్లి షాపులకు డిమాండ్**

**దరఖాస్తుల ప్రక్రియను పర్యవేక్షించిన కమీషనర్ నాగేందర్ రావు**

**భూపాలపల్లి రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త**

మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు జనం పోటీపడుతున్నారు. మహిళలు సైతం మద్యం షాపులకు దరఖాస్తులు సమర్పించేందుకు క్యూ కట్టారు. ఈనెల 4న మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టగా శుక్రవారంతో గడువు ప్రక్రియ ముగిసింది. ఈనెల 17వరకు 865 దరఖాస్తులు రాగా చివరి రోజు శ్రావణ శుక్రవారం కావడంతో జనం సెంటిమెంట్‌గా భావించి మేడారం, కాళేశ్వరం దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చి దరఖాస్తులు సమర్పించేందుకు క్యూ కట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 31, ములుగు జిల్లాలో 29షాపులకు దరఖాస్తులు వెల్లువెత్తగా మల్లంపల్లి, జంగాలపల్లి, చెల్పూర్ షాపులకు డిమాండ్ ఉందని అధికారులు తెలిపారు. గత మద్యం టెండర్‌లలో 1999దరఖాస్తులు రాగా ఈసారి తక్కువ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.